ప్రజాశక్తి
బుధవారం 16 ఆగస్టు 2023
8 పేజీలు



విశాఖపట్నం



అనకాపల్లి

అభివృద్ధికి పునరంకితమవుదాం

- ఇళ్లు, పరిశ్రమలు, వైద్యం, తాగునీటిపై దృష్టి
- రాష్ట్ర మంత్రులు రాజన్నదొర, విడదల రజని
- విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు
- వాడవాడలా ఎగిరిన జాతీయ జెండా



జెండాకు సెల్యూట్ చేస్తున్న మంత్రి రజని

విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా సాగాయి. వాడవాడలా జాతీయ జెండా ఎగిరింది. స్వాతంత్ర్య దినోత్సవ విశిష్టతను, నాటి పోరాటాలను, మహనీయుల త్యాగాలను వక్తలు వివరించారు. ప్రభుత్వం ఆధ్వర్యాన విశాఖపట్నంలో జరిగిన వేడుకలకు మంత్రి విడదల రజని, అనకాపల్లిలో జరిగిన వేడుకలకు పీడిక రాజన్నదొర ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సందేశాలిచ్చారు. వేడుకల్లో భాగంగా తలపెట్టిన సాంస్కృతిక సంబరాలు అబ్బురపరిచాయి. శకటాలు ఆకట్టుకున్నాయి.

ప్రజాశక్తి-అనకాపల్లి ప్రతినిధి, ఎంవిపి.కాలనీ

జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించడానికి ప్రతి ఒక్కరూ అంకితభావంతో బాధ్యతలు నిర్వర్తించడానికి పునరంకితం కావాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్నదొర అన్నారు. ఇది ప్రజల ప్రభుత్వం, ప్రజా సంక్షేమమే లక్ష్యమని అన్నారు. మంగళవారం అనకాపల్లిలోని ఎన్‌టిఆర్ స్టేడియంలో జరిగిన 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సందర్భంగా ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతు భరోసా పథకం కింద 2.59 లక్షల రైతు కుటుంబాలకు రూ.1462.60 కోట్లు పెట్టుబడి సాయాన్ని ప్రభుత్వం అందజేసిందన్నారు. 422 వైఎస్ఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్‌లలో ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ అమలుచేసి, 105 రకాల మందులు, 14 రకాల డయోగ్నస్టిక్స్ సేవలను అందుబాటులోకి తెచ్చిందన్నారు. నాడు-నేడు రెండో దశ కింద రూ.256 కోట్లతో 605 పాఠశాలలను ఆధునికీకరిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఆవాసానికీ వంద శాతం నాణ్యమైన తాగునీరు అందించే లక్ష్యంతో జల జీవన్ మిషన్ పథకం కింద రూ.135.92 కోట్లతో 2.5 లక్షల ఇళ్లకు ఇంటింటికీ మంచినీటి కుళాయిలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. 462 గ్రామ సచివాలయ భవన నిర్మాణాలకు 249 భవన నిర్మాణాలు మిగతా 2లో..



జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద నివాళ్లర్పిస్తున్న కమిషనర్, మేయర్



సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్న విద్యార్థులు



అనకాపల్లిలో మాట్లాడుతున్న రాజన్నదొర

కనీస పెన్షన్ రూ.9 వేలు ఇవ్వాలని దీక్ష

వార్త మెయిన్‌లో..

రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయిని మృతి

వార్త 3లో..

సృజనాత్మక ఆలోచనలకు ఎయులో ప్రోత్సాహం

వార్త 3లో..

నేటి నుంచి ఎపిఎల్ క్రీడా సంగ్రామం

సీజన్ - 2 ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హీరోయిన్ శ్రీలీల

విశాఖలో 27 వరకూ సందడి

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ

రాష్ట్రం నుంచి ఐపిఎల్‌కు క్రీడాకారులను తయారు చేయడమే లక్ష్యంగా ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 16 నుంచి 27వ తేదీ వరకూ వైజాగ్‌లోని డాక్టర్ వైఎస్ఆర్ ఎసిఎ, విడిసిఎ క్రికెట్ స్టేడియంలో ఎపిఎల్ - 2ను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. గత ఏడాది నిర్వహించిన ఎపిఎల్ సీజన్ -1కు బాగా ఆదరణ దక్కడంతో సీజన్ 2ను ప్రతిష్టాత్మకంగా, మరింత ఆకర్షణీయంగా నిర్వహించేందుకు ఎసిఎ సిద్ధమైంది. ఈ క్రమంలోనే 'మన ఆంధ్ర మన ఎపిఎల్' పేరిట రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో 3 కె రన్ చేపట్టారు. యువ క్రీడాకారుల్లో ఉత్సాహం నింపేందుకు విజయవాడ, వైజాగ్‌ల్లో నిర్వహించిన మెగా రన్‌లో ఎసిఎ కార్యదర్శి ఎస్ఆర్.గోపీనాథ్ రెడ్డి పాల్గొన్నారు. బుధవారం సాయంత్రం 4 గంటలకు ప్రారంభమయ్యే ఎపిఎల్ - 2 క్రికెట్ మ్యాచ్ ప్రారంభోత్సవానికి గౌరవ అతిథిగా హీరోయిన్ శ్రీ లీల హాజరై సందడి చేయనున్నారు. మ్యాచ్‌ను తిలకించేందుకు వచ్చిన వారికి ఉచితంగా ఇచ్చే టికెట్లపై పేరు, సెల్ నెంబర్ రాసి స్టేడియం వద్ద ఏర్పాటు చేసిన డ్రాప్ బాక్స్‌లో వేస్తే లక్కీ డిప్ తీస్తారు. మ్యాచ్ ప్రారంభమయ్యే 16, 19, 20, 26, 27 తేదీల్లో రోజుకు ఐదుగురిని లక్కీ డిప్‌లో ఎంపిక చేసి, నవంబర్‌లో నిర్వహించనున్న ఇండియా వర్సెస్ ఆస్ట్రేలియా మ్యాచ్‌ను తిలకించేందుకు ఉచితంగా పాస్‌లు ఇస్తారు. అదేవిధంగా ఎసిఎ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించనున్న కార్నివాల్‌లో ఫుడ్ ఫెస్టివల్, వివిధ రకాల గేమ్స్ ఉంటాయి. మిగతా 2లో..

విశాఖ బీచ్‌లో బాబు షో

- ఎపి సిఎం బటన్ నొక్కడం వల్ల ఎవరికి మేలని ప్రశ్న
- ఆర్థిక సంస్కరణలు, నోట్ల రద్దుపై సమర్థన
- 2047 విజన్ డాక్యుమెంట్‌లో 'వైజాగ్ స్టీల్‌ప్లాంట్'కు దక్కని స్థానం

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

విశాఖ బీచ్‌లో మంగళవారం సాయంత్రం చంద్రబాబు నిర్వహించిన రోడ్ షో, సభ పూర్తిగా రాజకీయ పరమైన విమర్శలు, ఆరోపణలతో సాగాయి. విశాఖను ఆర్థిక నగరంగా అభివృద్ధి చేసే ప్రణాళికలను తాను అధికారంలో ఉన్నప్పుడే చేశానని బాబు అన్నారు. తర్వాత హుదూద్ వచ్చినప్పుడు 10 రోజులు ఇక్కడే తాను ఉండి విశాఖను బాగు చేశానన్నారు. 2019 ఎన్నికల్లో నలుగురు ఎంఎల్ఎలను ఇచ్చిన ఘనత విశాఖదంటూ కొనియాడారు. అలాంటి విశాఖలో తన 2047 విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేయడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. దేశం ఆర్థిక రంగంలో దూసుకుపో తోందంటూ ఊదర గొట్టారు. కాగా, ప్రభుత్వ రంగ సంస్థలకు నిలయమైన విశాఖలో వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను ధ్వంసం చేసే కేంద్ర ప్రభుత్వ విధానంపై మాత్రం బాబు తన ప్రసంగంలో కనీస స్థాయిలో ప్రస్తావించలేదు. ఈ ప్రాంత అభివృద్ధికి మూలమైన స్టీల్‌ప్లాంట్, అది సృష్టిస్తున్న ఆర్థిక సంపద, ప్రైవేటీకరణతో కోల్పోతున్న గాజువాక ప్రాంత తలసరి ఆదాయ లెక్కలు మాత్రం తన విజన్ 2047లో బాబు చూపించలేకపోవడం ఈ డాక్యుమెంట్‌లో ఒక వైఫల్యంగానే చెప్పొచ్చు. సభకు హాజరైన వారి నుంచి బాబు ప్రసంగానికి కనీస స్థాయిలో కూడా స్పందన రాకపోవడం కనిపించింది. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వాన్ని, జగన్‌ను దూషించిన సందర్భంలోనూ ఎలాంటి స్పందనా రాలేదు.



విజన్ - 2047 డాక్యుమెంట్‌ను ఆవిష్కరిస్తున్న చంద్రబాబు

రాజకీయ సభ కాదంటూనే...

పూర్తిగా తన ఈ పర్యటన నాన్ పొలిటికల్ అంటూ తొలుత మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి..

అభివృద్ధికి పునరంకితమవుదాం

పూర్తయ్యాయన్నారు. నర్సీపట్నంలో రూ.500 కోట్లతో నిర్మిస్తున్న మెడికల్ కాలేజీ పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. పెద్దేరు రిజర్వాయర్ ప్రాజెక్టు కాలువ ఆధునికీకరణ పనులకు సంబంధించి రూ.84.40 కోట్లకు ప్రభుత్వం పరిపాలనా అనుమతులు మంజూరు చేసిందన్నారు. పేదలందరికీ ఇళ్ల పథకంలో భాగంగా మంజూరైన 68,671 ఇళ్లలో నిర్మాణాలు జరుగుతున్న 34,280 ఇళ్లలో 14,344 ఇళ్లు పూర్తిచేసినట్లు తెలిపారు. రూ.1.80 కోట్ల పెట్టుబడితో 35 పరిశ్రమల ఏర్పాటు విషయం ప్రతిపాదనల దశలో ఉందని, ఈ పరిశ్రమలు ఏర్పాటైతే కొత్తగా 1.06 లక్షల మందికి ఉపాధి కలుగుతుందని అన్నారు. మరో రూ.22.97 కోట్లతో 221 ఎంఎస్ఎంఇలు ఏర్పాటైతే మరో 8,064 మందికి ఉపాధి లభిస్తుందన్నారు. వివిధ శాఖల అభివృద్ధిని మంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి, ఎస్‌పి కె.మురళీకృష్ణ, జాయింట్ కలెక్టర్ జాహ్నవి, అసిస్టెంట్ కలెక్టర్ స్వరణ్‌రాజ్, డిఆర్ఒ అనిత, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

విశాఖలో..

విశాఖ నగరంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. అందులో భాగంగా ఉదయం 9 గంటలకు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్య శాఖ మంత్రి విడదల రజని జాతీయ పతాకావిష్కరణ చేసి, జాతీయ గీతాలాపన చేశారు. అనంతరం సాయుధ దళాల గౌరవ వందనం స్వీకరించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రగతిని వివరించారు. జిల్లాలో 63 పట్టణ ఆరోగ్య కేంద్రాలు, 9 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, గ్రామీణ ప్రాంతాల్లోని 54 వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్‌ల ద్వారా ప్రజలకు నిత్యం వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. నాడు – నేడు పథకం కింద ఆసుపత్రులను అభివృద్ధి చేస్తున్నామన్నారు. రూ.16.50 కోట్లతో అగనంపూడి ప్రాంతీయ వైద్యాలయ స్థాయిని 50 నుంచి 100 పడకలకు పెంచనున్నట్టు తెలిపారు. తదుపరి వివిధ ప్రభుత్వ శాఖలు రూపొందించిన 11 శకటాలను ప్రదర్శించారు. అదే విధంగా పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన 16 స్టాల్స్‌ను మంత్రి పరిశీలించారు. జిల్లాలో ఉత్తమ సేవలందించిన ప్రభుత్వ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన శకటాలలో జివిఎంసి శకటానికి మొదటి బహుమతి, విద్యా శాఖ శకటానికి ద్వితీయ బహుమతి, డిఆర్‌డిఎ, విఎంఆర్‌డిఎ శకటాలకు తృతీయ బహుమతి దక్కాయి. పశుసంవర్ధక శాఖ శకటం కన్సోలేషన్ బహుమతి పొందింది. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా గాజువాక, ఆనందపురం, చంద్రంపాలెం, గోపాలపట్నం పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన కళారూపాలు ఆకట్టుకున్నాయి. ఈ వేడుకలలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున, పోలీస్ కమిషనర్ సిఎం.త్రివిక్రమ వర్మ, జాయింట్ కలెక్టర్ కెఎస్.విశ్వనాథన్, జివిఎంసి కమిషనర్ సాయికాంత్ వర్మ, ఎంపీ ఎంవివి.సత్యనారాయణ, శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి, శాసనమండలి సభ్యులు వరుదు కల్యాణి, వంశీకృష్ణ శ్రీనివాస్, పి.రవీంద్రబాబు, గ్రంథాలయ చైర్మన్ కొండా రమాదేవి పాల్గొన్నారు.

జివిఎంసి ఆధ్వర్యాన..

జివిఎంసి ఆధ్వర్యంలోనూ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, కమిషనర్ సాయికాంత్ వర్మ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వీరు తొలుత జివిఎంసి ఎదురుగా ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం మేయర్ సందేశమిచ్చారు. 2022లో సాధించిన ప్రగతిని, లక్ష్యాలను మననం చేసుకుంటూ, లోపాలను సవరించుకొని 2023లో మరింత నూతనోత్సాహంతో విశాఖ నగర అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఇంజినీరింగ్ విభాగంలో 2022–23 సంవత్సరానికి సంబంధించి 455 పనులను రూ.61 కోట్లా 57 లక్షలా 78 వేల వ్యయంతో పూర్తి చేశామని, 105 పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. వార్డుల అభివృద్ధికి సమిష్టిగా కృషి చేస్తున్నామన్నారు. వీధి దీపాల నిర్వహణపై దృష్టి పెట్టామన్నారు. 2023 స్వచ్ఛ సర్వేక్షణ్‌లో మొదటి స్థానం సాధనే లక్ష్యంగా కృషి చేస్తున్నట్టు తెలిపారు. పనితీరులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని అభినందించారు. వేడుకల్లో భాగంగా తలపెట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

విశాఖ బీచ్‌లో బాబు షో

చెప్పిన చంద్రబాబు మంగళవారం జాతీయ జెండాలను తమ పార్టీ కార్యకర్తల చేత పట్టించి పూర్తిగా రాజకీయ ప్రసంగాలు, రాష్ట్రంలో సంక్షేమ పథకాలపై వ్యంగ్య వ్యాఖ్యానాలు చేశారు. ఆంధ్రప్రదేశ్‌ను గాడిలో పెట్టడానికే తాను ఇక్కడకు వచ్చి విజన్–2047 డాక్యుమెంట్‌ను ప్రవేశపెడుతున్నాని వెల్లడించడం విశేషం. తాను 2024లో అధికారంలోకి వస్తే కరెంట్ ఛార్జీలు ఉచితం అంటూ ప్రకటించారు. స్వాతంత్ర్యం వచ్చినా అవినీతి, నేరాలు దేశంలో పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 1991లో పివి హయాంలో ప్రారంభమైన ఆర్థిక సంస్కరణలను బాబు కొనియాడుతూ మరో వైపు మోడీ ప్రవేశపెట్టిన నోట్ల రద్దును సమర్థిస్తూ.. కొంతమంది దీన్ని వ్యతిరేకించారని విమర్శ చేశారు. దేశం, రాష్ట్రంలో పలు రుగ్మతలతో పేదరికం పెరిగిపోతోందని, 2047 డాక్యుమెంట్ ప్రకారం వెళితే అన్ని సమస్యలూ తీరిపోతాయని అన్నారు. రాష్ట్రంలో రివర్స్ పాలన సాగుతోందని, పోలవరాన్ని గోదావరిలో కలిపేసింది కాక ఈ ప్రభుత్వం ఆ ప్రాజెక్టును కేంద్రం చేయాలని 'కొత్త రాగం' తీస్తుందంటూ ఎద్దేవా చేశారు. ఐటికి గమ్యస్థానంగా హైదరాబాద్‌ను మార్చింది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమని చెప్పారు.

ఇంటర్నెట్, టెక్నాలజీపైనా పాత పాటే..

మెషిన్ టెక్నాలజీ, ఎఐ, రోబో టెక్నాలజీలతో ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తానంటూ పాత చింతకాయ పచ్చడినే చంద్రబాబు తన ప్రసంగంలో వడ్డించడం విశేషం. తాను అధికారానికి వస్తే రాష్ట్రంలోని అన్ని మండలాల్లోనూ ఉద్యోగులకు వర్క్ ఫ్రం హోం అమలు చేస్తానంటూ హామీ ఇచ్చారు. అమరావతి రాజధానిగా ఉండాలని విశాఖ ప్రజలూ కోరుకుంటున్నారని, విశాఖ ప్రజలు చాలా మంచివారని అన్నారు. అమరావతి కోసం రైతులు 32 వేల ఎకరాలను ఇచ్చారని రాజధాని ఇక్కడ వచ్చి ఉండి ఉంటే పేదరికం రాష్ట్రంలో తగ్గిపోయి ఉండేదన్నారు. ప్రసంగం అనంతరం ఇంటరాక్షన్ సెషన్‌లో పలువురు చంద్రబాబు ప్రవేశపెట్టిన విజన్ బాగుందంటూ వ్యాఖ్యానిస్తూ పలు ప్రశ్నలు వేశారు. ఎయులో అక్రమాలు, అవినీతి పెరిగాయని, వాటిని సరిచేయాలని ప్రొఫెసర్ జాన్ కోరారు. తుదకు ఈ కార్యక్రమంలో 30 మందే మిగలడం గమనార్హం. కార్యక్రమంలో టిడిపి ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, పీలా గోవింద సత్యనారాయణ, ఎం.శ్రీభరత్ పాల్గొన్నారు. కాగా ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు గైర్హాజరయ్యారు.

సిపిఎం, ప్రజాసంఘాల ఆధ్వర్యాన

స్వాతంత్ర్య వేడుకలు



మద్దిలపాలెంలో..

భారతదేశ 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పలుచోట్ల సిపిఎం, సిఐటియు, ప్రజాసంఘాల ఆధ్వర్యాన ఘనంగా నిర్వహించారు.

పెందుర్తి : కార్మికనగర్‌లో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జగన్, ప్రభావతి, చైతన్యనగర్ కాలనీ, ఆటో స్టాండ్‌లో సిపిఎం జోన్ కార్యదర్శి రమణి, అప్పలనరసయ్య కాలనీలో రామారావు, వీరానగర్‌లో అప్పలనాయుడు, పెందుర్తిలో జి.శంకరరావు, గాంధీనగర్‌లో శంకరరావు జాతీయ పతాకాలను ఎగురవేశారు. ఆయా కార్యక్రమాల్లో వెంకట్, లక్ష్మి, శ్రీను, ఆనంద్, గోపి, రామారావు తదితరులు పాల్గొన్నారు.

మాధవధార : కంచరపాలెం జోన్‌లో మాధవధార, బర్మాక్యాంపు, ఊర్వశి జంక్షన్, హష్మి భవనం, బిఎన్ఆర్ భవనం వద్ద జాతీయ జెండాలను ఎగురవేశారు. భారతదేశాన్ని బిజెపి హటావో – దేశ్‌కి బచావో అని నినదించి పోరాటం చేయాలని వక్తలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో మాధవధారలో కూన వెంకట్రావు, జిఎన్.మూర్తి, ఎస్.రాంగోపాల్, ఎస్.శ్రావణ్, కె.పార్వతి, ఎస్.ఆంజనేయులు, ఎస్.అమ్మలు, శ్రీదేవి, బర్మా క్యాంపులో సిహెచ్ కమల, జి.దేవి, సుశీల, సీత, ఐద్వా జిల్లా అధ్యక్షులు బి.పద్మ, బిఎన్ఆర్ భవనం వద్ద బొట్టా ఈశ్వరమ్మ, ఎం ఈశ్వరరావు, బుజ్జి, ఎస్.అప్పలరాజు, ఎస్.సోమేశ్వరరావు, పి. వెంకట్రావు, పి.రామారావు, ఓ.విజయ, ఎం.కల్యాణి, హష్మి భవనం వద్ద అరుణ్ జీ, ఎం.జయలక్ష్మి, సిహెచ్.సుమిత్ర, కె.శేషగిరి హేమలత, భానుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

గాజువాక : గాజువాక ప్రాంతంలో సిఐటియు ఆధ్వర్యాన పలుచోట్ల ప్రతిజ్ఞ చేశారు. దశమికొండలోని సిఐటియు కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎం.రాంబాబు, రాజు, జ్యోతి, దాలినాయుడు, బి.నాగేశ్వరరావు పాల్గొన్నారు. అప్పన కాలనీలో జరిగిన కార్యక్రమానికి అప్పారావు, శ్రీనగర్, సింహగిరి కాలనీలో జరిగిన కార్యక్రమాలో తాతారావు, వై.లక్ష్మణ్ పాల్గొన్నారు.

ములగాడ : జివిఎంసి 40, 58 నుంచి 63 వార్డుల పరిధిలో సిపిఎం, సిఐటియు ఆధ్వర్యాన స్వాతంత్ర దినోత్సవ వేడుకులు నిర్వహించారు. స్వాతంత్ర్యదినోత్సవం స్ఫూర్తితో 'బిజెపిని ఓడిద్దాం దేశాన్ని కాపాడుకుందాం' అని ప్రతిజ్ఞ చేశారు. జివిఎంసి, మూఠా, భవన నిర్మాణ సంఘం, హెచ్‌పిసిఎల్, కాకరలోవ, చింతలోవ, క్రాంతినగర్ర, త్రినాధపురం, దుర్గానగర్, జిఎ.కాలనీ, నెహ్రూనగర్, ములగాడ హౌసింగ్‌కాలనీ, గుల్లలపాలెం ప్రాంతాల్లో జెండాలను ఎగురవేశారు. ఆయా కార్యక్రమాల్లో సిపిఎం మల్కాపురం జోన్ కార్యదర్శి పి.పైడిరాజు, సిఐటియు జోన్ ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మణమూర్తి, సిపిఎం నాయకులు పివి.భాస్కరరావు, శ్రీను, కె.పెంటారావు, పి.రామారావు, బి.జగ్గునాయుడు, ఎల్.కృష్ణ, అర్జునరావు, వై.గంగాధర్, కె.రమణ, సూరిబాబు, జె.రామునాయుడు, రాజేష్, నరేష్ తదితర్లు పాల్గొన్నారు

తగరపువలస : సిఐటియు భీమిలి జోన్ కమిటీ ఆధ్వర్యాన తగరపువలస సిఐటి యు కార్యాలయం వద్ద త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఆర్ఎస్ఎన్.మూర్తి, రవ్వ నరసింగరావు తది తరులు పాల్గొన్నారు. భీమిలి – తగరపువలస, అనిల్ నీరుకొండ ఆసుపత్రి సమీపంలోని వైజంక్షన్ వద్ద, ఆటో స్టాండ్ల వద్ద సిఐటియు ఆధ్వర్యాన జెండా ఎగురవేశారు.

గాజువాక : పెదగంట్యాడ సిపిఎం కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు ఎన్.రామారావు, కొవిరి అప్పలరాజు, బైరెడ్డి గురప్ప, జి శ్రీనివాస్, నమ్మి రమణ, పాల వెంకయ్య, బి.ఆనంద్, బిఎస్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎంవిపి.కాలనీ : మతోన్మాదులు, బడా పెట్టుబడిదారుల నుంచి దేశ రక్షణ కోసం మరో స్వాతంత్ర్య పోరాటానికి ప్రజలు, కార్మికులు సిద్ధం కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్‌కెఎస్‌వి.కుమార్ పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మద్దిలపాలెం దరి పిఠాపురం కాలనీలో ఉన్న పార్టీ కార్యాలయం వద్ద వేడుకలు నిర్వహించారు. సీనియర్ నాయకులు జివిఎన్.చలపతి జెండావిష్కరణ చేశారు. పీతల అప్పారావు, అనపర్తి అప్పారావు, గణేష్, పివి.రమణలు స్వాతంత్ర్య సమరయోధులకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ నాయకులు పి.మణి, రమాప్రభ, నాయుడు, కె.కుమారి, పి.వెంకటరావు, ఎన్‌వి.రమణ, చంటి పాల్గొన్నారు.



మాధవధారలో..

కలెక్టరేట్ : సెవెన్ హిల్స్ హాస్పిటల్, సరస్వతి పార్క్ వద్ద, సులాబ్ కాంప్లెక్స్ వద్ద సిఐటియు, ప్రజా సంఘాల ఆధ్వర్యాన వేడుకలు నిర్వహించారు. అల్లిపురం సింహాల ద్వారం వద్ద ఆటో కార్మికులు, నిర్మాణ కార్మికులు జెండా ఎగురవేసి ప్రతిజ్ఞ చేశారు. కొత్త రోడ్డులో ముఠా కళాసీ యూనియన్ ఆధ్వర్యాన కార్యక్రమం జరిగింది. స్ప్రింగ్ రోడ్ జంక్షన్ వద్ద ప్రతిజ్ఞ చేశారు. కలెక్టర్ ఆఫీస్ ఎదురుగా మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ ఆధ్వర్యాన ప్రతిజ్ఞ చేశారు. డాబాగార్డెన్స్, కష్ణ గార్డెన్స్ వద్ద యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టారు. వేడుకల్లో సిఐటియు సీనియర్ నాయకులు ఎం.సుబ్బారావు, నాయుడు, నూకరాజు, రాజీ, వెంకట్రావు, గోపి, స్రవంతి, సుధాకర్, చంద్రశేఖర్, సంజయ్, సంతోష్, గణేష్, కుమార్, సూరీడు, సిఐటియు జోన్ ప్రధాన కార్యదర్శి చంద్రమౌళి పాల్గొన్నారు.

ప్రజాశక్తి ఆధ్వర్యాన..

కూర్మన్నపాలెం : ఆటోనగర్‌లోని ప్రజాశక్తి ఎడిషన్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జనరల్ మేనేజర్ ఎం.వెంకటేశ్వరరావు జెండాను ఎగురవేశారు. స్వాతంత్ర్యోద్యమ విశిష్టతను తెలియజేశారు. మోడీ హయాంలో నేడు దేశంలో మత విద్వేషాలు, అవినీతి, అక్రమాలు పెరిగాయన్నారు. కార్యక్రమంలో ప్రజాశక్తి జిల్లా సమన్వయ కమిటీ సభ్యులు ఎస్.రాజేష్ రెడ్డి, వై.సత్యనారాయణ, కె.అప్పలనాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.



ప్రజాశక్తి ఎడిషన్ కార్యాలయంలో..

జివిఎంసి, విఎంఆర్‌డిఎ అధికారులకు అవార్డులు



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి విడదల రజని చేతుల మీదుగా జివిఎంసి, విఎంఆర్‌డిఎ అధికారులు అవార్డులు అందుకున్నారు. వారంతా తమ సేవల్లో ఎంతో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. అవార్డులు అందుకున్న వారిలో జివిఎంసి యుసిడి పీడీ కెవి.పాపునాయుడు, జివిఎంసి అడిషనల్ కమిషనర్ (ఫైనాన్స్) ఎస్ఎస్.వర్మ, అడిషనల్ కమిషనర్ (జనరల్) వై.శ్రీనివాసరావు, విఎంఆర్‌డిఎ చీఫ్ ఇంజినీర్ పి.శివప్రసాద్, జివిఎంసి అసిస్టెంట్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ నాగేశ్వరరావు ఉన్నారు. వారిని పలువురు అభినందించారు.

ముగిసిన ఉపకార్ క్రికెట్ టోర్నమెంట్

ప్రజాశక్తి - ఆరిలోవ : ఉపకార్ ట్రస్టు ఆధ్వర్యాన నిర్వహించిన ఉపకార్ కప్ క్రికెట్ టోర్నమెంట్ సీజన్ -1 పోటీలు మంగళవారం ముగిశాయి. విజేతలకు ఆరిలోవ హెల్త్‌సిటీ క్రీడా మైదానంలో బహుమతులు ప్రదానం చేశారు. అంతకు ముందు చినగదిలి నుంచి 300 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపకార్ ట్రస్టు చైర్మన్, సినీ నిర్మాత కంచర్ల అచ్యుతరావు మాట్లాడుతూ, క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందన్నారు. టోర్నమెంట్‌లో విజేతగా నిలిచిన వైజాగ్ శ్రీను ఎలవెన్స్ జట్టుకు రూ.1 లక్ష నగదు, ట్రోఫీని అందజేశారు. రెండో విజేత కంచర్ల ఎలెవన్ జట్టుకు రూ.50 వేలు, ట్రోఫీని అందజేశారు.

దుర్గాగణపతి ఆలయ వార్షికోత్సవం

ప్రజాశక్తి-సీతమ్మధర : జివిఎంసి 25వ వార్డు పరిధిలోని దుర్గాగణపతి ఆలయం 31వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ అధ్యక్షులు, వైసిపి కార్పొరేటర్ సారిపల్లి గోవింద్ తెలిపారు. బుధవారం ఉదయం నాలుగు గంటల నుంచి గణపతి హోమం, పంచామృత అభిషేకాలతో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు చెప్పారు. సాయంత్రం ఐదు గంటలకు 108 పాల కళాశాలతో సీతంపేట పురవీధుల్లో స్వామివారి పల్లకి ఊరేగింపు ఉంటుందని చెప్పారు.

వైద్య విద్యార్థినికి అభినందల వెల్లువ

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక గొల్లలపాలేనికి చెందిన మంత్రి ప్రగడ సాయి సూర్య శ్రీజకు కాకినాడ రంగరాయ వైద్య కళాశాలలో వైద్య విద్యార్థినిగా ప్రవేశం లభించింది. ఈ మేరకు ఉపాధ్యాయులైన ఆమె తల్లిదండ్రులు సూర్యమహేశ్వరరావు, వెంకటలక్ష్మి మంగళవారం తెలిపారు. ఈ ఏడాది నీట్ పరీక్షలో శ్రీజ 720 మార్కులకు గాను 617 మార్కులతో రాష్ట్ర స్థాయిలో 630వ ర్యాంక్ సాధించినట్లు పేర్కొన్నారు. ఈమె ప్రాథమిక విద్య స్థానిక సన్ స్కూల్‌లో, ఇంటర్ సంగివలస శశి కళాశాలలో సాగింది. వైద్య కళాశాలలో ప్రవేశం పొందడం పట్ల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్థానికులు హర్షం వెలిబుచ్చారు.

ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు చేయూత

ప్రజాశక్తి -ఆనందపురం : ఆనందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జైజవాన్ ఫౌండేషన్ ఆధ్వర్యాన పదో తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహంతో పాటు మెమోంటోలను అందజేశారు. ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఆనందపురం హైస్కూల్‌లో పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన ఐదుగురు విద్యార్థులు రమ్యశ్రీ, మధుప్రియ, రాకేష్ ప్రవీణ్‌కుమార్, యోగేంద్రకు జై జవాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కుప్ప రాజశేఖర్ సౌజన్యంతో నగదు, ఫౌండేషన్ షీల్డు అందించి, సత్కరించారు. స్థానిక సర్పంచ్ చందక లక్ష్మి, ఎంపిటిసి సభ్యులు కొట్యేడ రమాదేవి, హైస్కూల్ చైర్మన్ చందక అప్పలనాయుడు, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బి.శ్రీనివాసరావు, ఓపెన్ స్కూల్ కో-ఆర్డినేటర్ కెఆర్‌కె.రావు పట్నాయక్, సుశీలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సేవకులు సత్యంమూర్తి, లక్ష్మణ మూర్తి, జై జవాన్ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ ముడసల శ్రీను, సెక్రటరీ ముడసల కార్తీక్, ట్రెజరర్ కుప్ప రామలక్ష్మి, సభ్యులు లోకేష్, అప్పారావు, రాజు, శ్రీను, వంశీ, గణేష్, రాజు, శివ, రాజు పాల్గొన్నారు.

సృజనాత్మక ఆలోచనలకు ఎయులో ప్రోత్సాహం

ప్రజాశక్తి-విశాఖపట్నం : సృజనాత్మక ఆలోచనలతో పనిచేసే యువతకు ఎయులో సంపూర్ణ ప్రోత్సాహం అందిస్తామని వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి తెలిపారు. మంగళవార తన కార్యాలయంలో ఎయు ఎలక్ట్రిక్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యాన ఈ నెల 31న నిర్వహించే 'కెపాసిటీ ఎన్‌హేన్స్‌మెంట్ ఆఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్' పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఎయు కంప్యూటర్ సైన్స్, ఈసిఈ, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ విభాగాలకు చెందిన విద్యార్థులు తమ నవ్య ఆలోచనలను ఈ సదస్సులో పంచుకుంటారని చెప్పారు. వీటిలో ఎంపికైన 5 ఆలోచనలకు ఏయూ ఆ హబ్‌లో స్థానం కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆచార్య కె.రమాసుధ, ఆచార్య పి.మల్లికార్జునరావు, విభాగ ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇండియా విజన్ 2047కి తరలిన టిడిపి శ్రేణులు

ప్రజాశక్తి-ఉక్కునగరం : బీచ్ రోడ్డులో టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు చేపట్టిన ఇండియా విజన్ 2047 పాదయాత్రకు జివిఎంసి 87వ వార్డు టిడిపి నేతలు, కార్యకర్తలు ర్యాలీగా తరలివెళ్లారు. ఈ ర్యాలీని పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాథం జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రాజన్‌రాజు, విజయరామరాజు, కళ్లేపలి శ్రీనివాసవర్మ, డివి. అప్పారావు, రమణమూర్తి, ప్రగడ దానయ్య, పెంటయ్య, కడుపుట్ల శ్రీను, నూకరాజు, పోలరావు, కణితి ఈశ్వరరావు, కిరణ్, శిరసపల్లి బాబురావు, భాగ్యలక్ష్మి, రాజేంద్ర, గెద్దాడ రాంబాబు, గెద్దాడ అప్పారావు, గురవయ్య, రంజిత్, దేముళ్లు తదితరులు పాల్గొన్నారు.

మెగా రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-పెందుర్తి : జివిఎంసి 97వ వార్డు పరిధి చినముసిడివాడలో డిజైన్ టు డిజైన్ ఆధ్వర్యాన మంగళవారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డిజైన్ టు డిజైన్ చైర్మన్ శానాపతి నాయుడు మాట్లాడుతూ, ఏటా స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఒకరి రక్తం దానం మరొకరికి ప్రాణదానం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న డిజైన్ టు డిజైన్ సభ్యులు

నేరాలు ఘోరాలు





రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంధ్యారాణి

స్వతంత్ర వేడుకలకు వెళ్తూ..

రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయిని మృతి

ప్రజాశక్తి -ఆనందపురం : మండలంలోని సొంత్యాం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయురాలు మృతి చెందారు. తగరపువలస కొత్తపేటకు చెందిన పీవీ సంధ్యారాణి (46) కె.కోటపాడు మండలం గోండుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం నిమిత్తం తగరపువలస నుంచి కారులో బయలుదేరి పాఠశాలకు వెళ్తున్నారు. సొంత్యాం ఎన్ఎస్ఆర్‌ఐటి కళాశాల సమీపంలోకి వచ్చేసరికి కారు ముందు టైర్ పేలి అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో సంధ్యారాణి తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరు ఉపాధ్యాయులకు స్వల్ప గాయాలయ్యాయి. ఆనందపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

యుటిఎఫ్ సంతాపం

సంధ్యారాణి భౌతిక కాయాన్ని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబేద్కర్, కార్యదర్శి యు.రాము, భీమిలి మండల అధ్యక్షులు ఎల్‌వి శ్రీనివాసరావు, పలువురు ఉపాధ్యాయులు సందర్శించి నివాళు లర్పించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

భవనం పై నుంచి పడి తాపీ మేస్త్రీ మృతి

ప్రజాశక్తి -పద్మనాభం : మండలంలోని మద్ది గ్రామంలో ఇంటి పని చేస్తూ ప్రమాదవశాత్తూ కింద పడి తాపీ మేస్త్రీ మృతి చెందినట్లు పద్మనాభం సిఐ సన్యాసినాయుడు తెలిపారు. ఘటనకు సంబంధించి సిఐ కథనం ప్రకారం... మధురవాడ కొమ్మాది గ్రామానికి చెందిన తాపీ మేస్త్రి జి.శంకరరావు సోమవారం బి.సత్యనారాయణ ఇంటి మూడో అంతస్తులో పనిచేస్తున్నారు. మధ్యాహ్నం మూడు గంటలకు వర్షంతో పాటు బలమైన ఈదురుగాలులు వీయడంతో ప్రమాదవశాత్తు భవనంపై నుంచి కింద పడిపోయాడు. తలకు బలమైన గాయం కావడంతో వెంటనే విజయనగరంలోని తిరుమల ఆసుపత్రికి, తర్వాత మహారాజా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతిచెందారు. ఆయన భార్య జి.అలేఖ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.

పలుచోట్ల జెండా పండగ



వేడుకల్లో పాల్గొన్న అల్లూరి వాకర్స్ అసోసియేషన్ సభ్యులు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : అల్లూరి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీతమ్మధారలోని అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద వేడుకలు నిర్వహించారు. అసోసియేషన్ గౌరవాధ్యక్షులు సిహెచ్.నర్సింగరావు, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అల్లూరి నర్సింహరాజు, ఎస్.సంజీవయ్య తదితరులు అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వెంకటపతిరాజు, ఎన్.వెంకటరావు, శాంతారాం పాల్గొన్నారు.

విశాఖపట్నం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున జాతీయ పతాకావిష్కరణగావించారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ హుస్సేన్ సాహెబ్ పాల్గొన్నారు. అలాగే కలెక్టరేట్ ఆవరణలో ఉన్న గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి కలెక్టర్ మల్లికార్జున నివాళ్లర్పించారు. జెసి విశ్వనాథన్, డిఆర్ఒ శ్రీనివాసమూర్తి, ఆర్‌డిఒ హుస్సేన్ సాహెబ్ పాల్గొన్నారు.

ఎంవిపి.కాలనీలోని కిడ్స్ గార్డెన్ పబ్లిక్ స్కూల్‌లో జరిగిన వేడుకల్లో సిబిఐ మాజీ జెడి వివి.లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. మద్దిలపాలెంలోని కృష్ణా కాలేజీ రోడ్డులో ఉన్న వైసిపి కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో పార్టీ జిల్లా అధ్యక్షులు కోలా గురువులు జెండా ఎగురవేశారు. పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

సాగర్ నగర్ పరిధి వివేకానంద నగర్‌లో జరిగిన వేడుకల్లో ఎనిమిదో వార్డు కార్పొరేటర్ లోడగల అప్పారావు, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురళీధర్ మాట్లాడారు. వివేకానంద నగర్ నాయకులు ఎస్ఎస్.నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు పోలిరెడ్డి, మాజీ వార్డు మెంబెర్ గోపి, శ్రీనివాస్, భాస్కరరావు,



మాట్లాడుతున్న జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురళీధర్

గంధవరంలో ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి- పద్మనాభం : సత్యసాయిబాబా జయంతోత్సవాల్లో భాగంగా మండలంలోని గంధవరంలో సర్పంచ్ జివివికె.వర్మ ఆధ్వర్యాన మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. విశాఖ కంటి ఆసుపత్రి వైద్యులు 60 మందికి తనిఖీలు చేశారు. వీరిలో పదిమందికి కంటి ఆపరేషన్ అవసరమని గుర్తించారు.

ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు


తోకాడ సమైక్య అపార్ట్‌మెంట్‌లో మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-యంత్రాంగం

భారతదేశ 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని వాడవాడలా మంగళవారం ఘనంగా నిర్వహించారు. త్రివర్ణపతాకాలను ఎగురవేశారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను కొనియాడారు.

గాజువాక : తోకాడ సమైక్య అపార్ట్‌మెంట్‌లో అసోసియేషన్ అధ్యక్షులు ఎం.వెంకటేశ్వరరావు జెండా ఎగరేశారు. అనంతరం రాజ్యాంగ పీఠికను చదివి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో తవిటయ్య, తవుడన్న, స్వప్న, మణి పాల్గొన్నారు. శీలానగర్ అవ్ కీపింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యాన ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కార్పొరేటర్ గోవింద్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వై.సత్యవతి, పిఎస్ఎన్.రాజు, కృష్ణ, నాయుడు పాల్గొన్నారు.

గాజువాక జోనల్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జోనల్ కమిషనర్ సింహాచలం, కార్పొరేటర్లు పాల్గొన్నారు. ఆటోనగర్ ఐలా ఆఫీసులో నిర్వహించిన వేడుకల్లో వాసవ అధ్యక్షులు పాండురంగప్రసాద్, ఐలా సెక్రెటరీ సిహెచ్ సత్యనారాయణ పాల్గొన్నారు.

ఉక్కునగరం : కూర్మన్నపాలెం ఎ ఫ్లస్ హాస్పిటల్ వద్ద లయన్స్ క్లబ్ ఆధ్వర్యాన ఏర్పాటుచేసిన కార్యక్రమంలో తిప్పల దేవన్‌రెడ్డి పాల్గొని రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు. సెలెస్ట్ అపార్ట్‌మెంట్‌లో దేవన్‌రెడ్డి పావురాన్ని ఎగురవేశారు. అగనంపూడి జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో పదో తరగతి పరీక్షల్లో మొదటి మూడుస్థానాల్లో నిలిచిన విద్యార్థులు ప్రైజ్‌మనీ అందించారు. కణితి హైస్కూల్‌లో ఆటలపోటీల విజేతలకు బహుమతులు అందజేశారు.

జివిఎంసి 87 వార్డు పరిధి వడ్లపూడి ఎంపియుపి పాఠశాల, తిరుమలనగర్, డాలీ ఫ్లేస్కూల్, కెఆర్ ప్లేస్కూల్, జిమ్స్ టాలెంట్ పబ్లిక్ స్కూల్ తదితర చోట్ల కార్పొరేటర్ బొండా జగన్నాథం జెండా ఎగురవేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ఐఎన్‌టియుసి కార్యాలయంలో మంత్రి రాజశేఖర్ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో నీరుకొండ రామచంద్రరావు పాల్గొన్నారు

కూర్మన్నపాలెం : కూర్మన్నపాలెం ముస్తాఫా జంక్షన్ సమీపంలో ఉన్న న్యూహారిజన్ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో ప్రిన్సిపల్ యు.కాశీదేముడు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ, ఎందరో మహనీయుల ప్రాణ త్యాగాలతో మనకు స్వాతంత్ర్యం సిద్ధించిందని విద్యార్థులకు వివరించారు. అనంతరం


న్యూహారిజన్ పాఠశాలలో జెండాను ఎగురవేస్తున్న ప్రిన్సిపల్ కాశీదేముడు

సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా 2022-23 విద్యా సంవత్సరానికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును ప్రకటించారు.

ములగాడ: పారిశ్రామిక ప్రాంతంలోని 7 వార్డుల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. అన్ని రాజకీయ పార్టీల కార్యాలయాలు, హెచ్‌పిసిఎల్, హిందుస్థాన్ షిప్ యార్డు, బిపిసిఎల్, ఐఒసి, కోరమండల్, ప్రభుత్వ పాఠశాలల్లో జాతీయ పతాకాలను ఎగురవేశారు. ప్రతిజ్ఞ చేశారు. జివిఎంసి 40, 58, 59, 60, 61, 62, 63 వార్డుల్లో వైసిపి కార్పొరేటర్లు, వార్డు ఇన్‌ఛార్జుల ఆధ్వర్యాన నిర్వహించిన వేడుకల్లో పశ్చిమ నియోజకవర్గం వైసిపి సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ జాతీయ పతాకాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమాల్లో కార్పోరేటర్లు గుండపు నాగేశ్వరరావు, బల్ల లక్ష్మణరావు, గులిగిందల లావణ్య, కొణతాల సుధ పాల్గొన్నారు. మల్కాపురం పోలీస్‌స్టేషన్లో సిఐలు జి.డి.బాబు, తులసీదాస్, జెండాను ఎగురవేశారు. ములగాడ మండల కార్యాలయంలో ఎమ్మెల్యే గణబాబు పతాకాన్ని ఎగురవేశారు. తహశీల్దార్ వీరభద్రరావు పాల్గొన్నారు. హెచ్‌పిసిఎల్‌లో సిఐఎస్ఎఫ్ గౌరవవందనాన్ని ఈడీ స్వీకరించారు.

కరాస: ఎన్ఎస్‌టిఎల్‌లో డైరెక్టర్ డాక్టర్ అబ్రహం వర్గీస్ ఆధ్వర్యాన జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.


ఎమ్మెల్యే గణబాబు జెండా ఆవిష్కరణ

గోపాలపట్నం : 90వ వార్డు పరిధి బుచ్చిరాజుపాలెంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే పెతకంశెట్టి గణబాబు జెండాను ఎగురవేశారు. గోపాలపట్నం హైస్కూల్లో మహాత్మాగాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గోపాలపట్నం మండల తహశీల్దార్ జయ, కార్పొరేటర్ బొమ్మిడి రమణ పాల్గొన్నారు. గోపాలపట్నం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో, గోపాలపట్నం రైతు బజార్ ఆటో స్టాండ్ వద్ద జివిఎంసి కో-ఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గునిశెట్టి శ్రీనివాసరావు, బండారు శ్రీనివాసరావు పాల్గొన్నారు. హరిజన వెంకటాపురంలో రాష్ట్ర యువశక్తి అవార్డు గ్రహీత నందవరం సోములు జెండాను ఎగురవేశారు.

సీతమ్మధార : గురుద్వార్ సమీపంలోని శ్రీ నవోదయ జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ బోర్డు ఆర్ఐఒ సత్యనారాయణ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో కాలేజీ చైర్మన్ బిశెట్టి రాము, డీన్ బిశెట్టి మురళీప్రసాద్ పాల్గొన్నారు. క్షత్రియ సంక్షేమ సమితి ఆధ్వర్యాన సీతమ్మధార క్షత్రియ కల్యాణ


నవోదయ కాలేజీలో జ్ఞాపికను అందిస్తున్న ఆర్‌ఐఒ

మండపంలో నిర్వహించిన కార్యక్రమంలో వైసిపి సమన్వయకర్త కెకె.రాజు జెండా ఎగురవేశారు. పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు పంపిణీ, రక్తదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కె.అనిల్‌కుమార్ రాజు, శివాజి రాజు పాల్గొన్నారు. ఉత్తర నియోజకవర్గ వైసిపి కార్యాలయంలో కెకె.రాజు జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో చొక్కాకుల లక్ష్మీవెంకట్రావు, రవిరాజు పాల్గొన్నారు.

26 వార్డు పరిధిలోని టిడిపి కార్యాలయం, జివిఎంసి ప్రాథమిక పాఠశాల, హైస్కూల్, అక్కయ్యపాలెం పోస్టాఫీసు ఆటో స్టాండ్, సాయిదుర్గా ఆటో స్టాండ్‌లో టిడిపి కార్పొరేటర్ ముక్కా శ్రావణి జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ముక్కా కిషోర్‌కుమార్ పాల్గొన్నారు. అక్కయ్యపాలెం ప్రాంతంలోని పలు ఆటో స్టాండ్‌లలో ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జిఎస్‌జె అచ్యుతరావు, జి.వామనమూర్తి పతాకాలను ఎగరవేశారు.

నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్‌లో సిఐ శ్రీనివాస్, సీతమ్మధార అర్బన్ తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఆనంద్‌కుమార్ జెండాలు ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో డిటిత్రినాధరావు ఆర్ఐ ఇబ్రహీం పాల్గొన్నారు.

పెందుర్తి : జివిఎంసి 96వ వార్డు పరిధి జెన్ఎన్‌యుఆర్ఎం కాలనీలో శరగడం చిన్న అప్పలనాయుడు జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో వేగి శ్రీనివాసరావు, అవగడ్డ సోమినాయుడు పాల్గొన్నారు.

విశాఖపట్నం : ఎయు మైదానంలో జాతీయపతాకాన్ని వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి ఎగురవేశారు. పరిపాలనా భవనం వద్దనున్న మహాత్మగాంధీ విగ్రహానికి పూలమాల వేశారు.

మాధవధార : బాలభాను విద్యాలయంలో త్రివర్ణపతాకాన్ని జనశిక్షణ సంస్థాన్ చైర్మన్ సి.అచ్యుత రామరాజు ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో చింతలపాటి సత్యదేవ్, వారణాసి పార్వతి తదితరులు పాల్గొన్నారు.


బాలభాను విద్యాలయంలో...

భీమునిపట్నం : ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఆవరణలో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఎండిఒ కార్యాలయంలో ఎంపిపి దంతులూరి వెంకట శివ సూర్య నారాయణ రాజు (వాసు రాజు)తో కలిసి ఎమ్మెల్యే జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎండిఒ పి.వెంకటరమణ జివిఎంసి ఒకటో జోన్ పాల్గొన్నారు.


భీమిలి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో...

కార్యాలయం వద్ద జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. 3వ వార్డు కార్పొరేటర్ గంటా అప్పలకొండ పాల్గొన్నారు. స్థానిక ప్రభుత్వ డైట్‌లో ప్రిన్సిపల్ ఎల్ సుధాకర్ జెండా ఎగురవేశారు. స్థానిక టిడిపి కార్యాలయంలో కోరాడ రాజబాబు జెండాను ఎగురవేశారు. భీమిలి, రాయిపాలెం, చిట్టివలస జెడ్‌పి ఉన్నత పాఠశాలల్లో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సిహెచ్.సింహాచలం, జయంతి రాధాకుమారి, పొట్నూరు మురళీ మోహనరావు పాల్గొన్నారు.

చిప్పాడ దివీస్ ఆధ్వర్యంలో 9 గ్రామ పంచాయతీల్లో 25 ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతలకు రూ.1.50 లక్షల విలువైన బహుమతులు అందజేశారు. చిప్పాడ జెడ్పీ హైస్కూల్ వేడుకల్లో సర్పంచ్ వెంపాడ రమావతి, తల్లి దండ్రుల కమిటీ చైర్‌పర్సన్ సత్య కామేశ్వరి పాల్గొన్నారు. చిట్టివలస జ్యూట్ మిల్లు కాంగ్రెస్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సంఘం కార్యాలయం వద్ద జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో దల్లి అప్పలరెడ్డి, ఎస్.శంకరరెడ్డి, ఆదిరెడ్డి పాల్గొన్నారు.

మధురవాడ : గీతం యూనివర్శిటీలో అధ్యక్షులు ఎం.శ్రీభరత్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్దవట్టం, ప్రో వైస్ ఛాన్సలర్లు ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు పాల్గొన్నారు.


గీతంలో...

పద్మనాభం : మండలంలోని మద్ది జిల్లా పరిషత్ హైస్కూల్‌లో విద్యార్థులు 15 రకాల విన్యాసాలు చేశారు. తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఎంపిపి రాంబాబు, పద్మనాభం పోలీస్‌స్టేషన్ వద్ద సిఐ సన్యాసినాయుడు జాతీయ జెండాలను ఎగరవేశారు. కార్యక్రమాల్లో ఎంపిడిఒ ఎం.విజయకుమార్, తహశీల్దార్ టి.శ్రీవల్లి పాల్గొన్నారు.

పద్మనాభం ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా మండలంలోని గుడ్డువలస గ్రామానికి చెందిన కొంతమందికి భూ యాజమాన్య హక్కు పత్రాలను ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రాంబాబు, జడ్‌పిటిసి గిరిబాబు పాల్గొన్నారు

ఆనందపురం : మండల పరిషత్, కార్యాలయం వద్ద గాంధీజీ విగ్రహానికి భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఎగరవేశారు. తహశీల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్ల వద్ద అధికారుల సమక్షంలో జాతీయ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిడిఒ అడపా లవరాజు, సిఐ రామచంద్రరావు పాల్గొన్నారు. ఏక్యూజే కళాశాలలో, గుడిలోవ ఏ ఫ్యూచర్ కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమాల్లో చైర్మన్ వివి ఫారెస్ట్ సిద్దికి డైరెక్టర్ పి.సుధారాణి ఎన్ఎస్ఎస్పిఒ పవన్ కుమార్ పాల్గొన్నారు. నీలకుండీల వద్ద ఉన్న శ్రీ సాయి స్వామి వివేకానంద పాఠశాలలో పాత్ర ప్రాజెక్ట్ అధినేత రామచంద్ర పాత్ర. పాఠశాల నిర్వాహకులు మింది సురేష్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఆనందపురం జిల్లా పరిషత్ పాఠశాలలో సర్పంచ్ చందక లక్ష్మి, మాజీ కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు చందక సూరిబాబు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సింహాచలం: సింహాచల దేవస్థానం పరిపాలన భవనం ప్రాంతంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరాజు, అడవివరం సహకార పరపతి సంఘం ఆవరణలో అధ్యక్షులు కర్రి అప్పలస్వామి, సింహాచలం గ్రామీణ ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి నాయక్, పలు పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జెండాలను ఎగురవేశారు.

లీగల్ విలేకరి : విశాఖ జిల్లా కోర్టు ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్ ఎగురవేశారు. అనంతరం న్యాయవాదుల సంఘం ఆధ్వర్యాన సీనియర్ న్యాయవాదులు కందాల శ్రీనివాసరావు, సీమలపాటి శ్రీరామ్‌మూర్తి, సంజీవరావునాయుడును సన్మానించారు.

ఆరిలోవ : విశాఖ కేంద్రకారాగారంలో పర్యవేక్షణాధికారి కిషోర్ కుమార్ జాతీయ జెండాను ఎగుర వేశారు. ఎఆర్ పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి వెంకటేశ్వర్లు, జైలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

విమ్స్‌లో డైరెక్టర్ డాక్టర్ కె.రాంబాబు జాతీయ జెండాను ఎగుర వేశారు. అనంతరం ఉత్తమ సేవలు అందించిన సిబ్బందికి ప్రశంసాపత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఆర్ఎంఒలు, కార్యాలయ పరిపాలనాధికారి, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

11వ వార్డు బాలాజీనగర్‌లోని అంజనా స్కూల్లో మేయర్ గొలగాని హరివెంకట కుమారి జాతీయ జెండాను ఎగుర వేశారు. ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఆరిలోవ, దీనదయాల్‌పురంలోని ప్రభుత్వ బాలుర పరిశీలన గృహంలో పర్యవేక్షణాధికారి వీరయ్య ఆధ్వర్యాన వేడుకలు నిర్వహించారు. జెజెబి సభ్యులు సునీత, ఆసరా సెక్రటరీ ఎం.శోభారాణి తదితరులు పాల్గొన్నారు. 10వ వార్డు పరిధి రవీంద్రనగర్‌లోని జయ ఫంక్షన్ హాలు వద్ద వైసిపి ఇన్‌ఛార్జి జగ్గుపిల్ల జయఅప్పలరాజు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు బీజపు పైడిరాజు, రజనీ రెడ్డి పాల్గొన్నారు. 12వ వార్డు పరిధి ఆరిలోవ కాలనీ, సచివాలయం వద్ద కార్పొరేటర్ అక్కరమాని రోహిణి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు సత్తి మందారెడ్డి, కన్నేటి సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

రవీంద్రనగర్ సేవాస్ఫూర్తి అసోసియేషన్ భవనం వద్ద స్వాతంత్ర్య దినోత్సవాన్ని నిర్వహించారు. ముడసర్లోవ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన స్కిల్ డెవలప్‌మెంటు ఇనిస్టిట్యూట్ వద్ద జాతీయ జెండాను కార్పొరేటర్ కెల్ల సునీత ఎగురవేశారు. సీనియర్ వాకర్స్ అప్పలనాయుడును సన్మానించారు. ఆటల పోటీల్లో గెలుపొందిన వాకర్స్‌కు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, మూర్తి, ఈశ్వరరావు పాల్గొన్నారు.


వడ్లపూడి నిర్వాసిత కాలనీలో...

ప్రజాశక్తి
5
బుధవారం 16 ఆగస్టు 2023

వాడవాడలా ఎగిరిన మువ్వన్నెల జెండా

ప్రజాశక్తి- విలేకర్ల బృందం

77వ స్వాతంత్ర్య దినోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది.


కార్యక్రమంలో పాల్గొన్న సబ్బవరం కెజిబివి విద్యార్థులు


జెండాను ఆవిష్కరిస్తున్న ఏడువాక సత్యారావు


సెల్యూట్ చేస్తున్న ఎన్‌టిపిసి అధికారి

అనకాపల్లి : మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి గొర్లి సూరిబాబు, అనకాపల్లి కోర్టు సముదాయ భవనంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గంగరాజు, జిల్లా ఉపకారాగారంలో అధికారి బి.కృష్ణారావు, ఆర్ఎఆర్ఎస్‌లో ఏడీఆర్ డాక్టర్ పివికే జగన్నాథరావు జాతీయ జెండాలను ఎగురవేశారు. స్థానిక టిడిపి పార్లమెంటరీ పార్టీ కార్యాలయం వద్ద పార్టీ జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు, గవరపాలెం టిడిపి కార్యాలయం వద్ద మాజీ ఎమ్మెల్యే పీల గోవింద సత్యనారాయణ, సిపిఐ కార్యాలయం వద్ద జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద శిష్టా జోగారావు, డైట్ కళాశాలలో చైర్మన్ దాడి రత్నాకర్, స్థానిక ఆస్క్ ఇంజనీరింగ్ కళాశాలలో వర్తక సంఘం కార్యదర్శి కొణతాల లక్ష్మీనారాయణ, ఏఎంఏఎల్ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ జయ బాబు, తుమ్మపాల జెడ్‌పి హైస్కూల్‌లో కమిటీ చైర్మన్ గొంతిన శ్రీనివాసరావు, పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ తట్ట పెంటయ్య నాయుడు, దిబ్బపాలెంలో సర్పంచ్ పీలా ఉష అప్పారావు పతాకావిష్కరణలు చేశారు.

యలమంచిలి : స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, ఎంపిడిఓ కార్యలయంలో జాతీయ జెండాను ఎమ్మెల్యే యువి.రమణమూర్తి రాజు పతాకాన్ని ఎగురవేశారు. మున్సిపల్ కార్యాలయం చేరుకొని జాతాయ జెండాకు వందనం చేశారు. కార్యక్రమంలో మున్సిల్ చైర్‌పర్సన్ రమాకుమారి, కమిషనర్ వీరయ్య పాల్గొన్నారు. టిపిఓ శ్రీలక్ష్మి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు, అక్కౌంట్స్ ఆఫీసర్ బీబీకి ప్రశంసా పత్రాలు అందజేశారు. పోలీసు స్టేషన్‌లో సిఐ గఫూర్, రూరల్ ఎస్ఐ సన్నిబాబు, రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దారు రాణీ అమ్మాజీ, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అప్పారావు, కొక్కిరాపల్లి పిఎసిఎస్‌లో ఛైర్మన్ మళ్ల కొండబాబు జాతీయ పతాకాలాను ఎగురవేశారు.

మునగపాక రూరల్ : మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యే రమణమూర్తి రాజు, టిడిపి కార్యాలయంలో దాడి ముసలి నాయుడు జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో వైసిపి జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్, మాజీ డిసిసిబి చైర్మన్ యు సుకుమార్ వర్మ, జడ్పిటిసి పెంటకోట స్వామి సత్యనారాయణ, ఎంపీపీ మళ్ల జయలక్ష్మి పాల్గొన్నారు.

కశింకోట : మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్‌పిపి కలగా లక్ష్మి, పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ ఆదినారాయణ రెడ్డి, తాళ్ళపాలెం గాయత్రి ప్రైమరీ హైస్కూల్‌లో బి.రామ్ కుమార్, భార్గవి విద్యా మందిర్‌లో డి.రవి, కన్నూరుపాలెం గీత స్కూల్‌లో కరస్పాండెంట్ యస్ అన్నారావు, నరిశింగబిల్లి నిజా ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో కొన నాయుడు, పూర్ణచంద్ర పాఠశాలలో విటి నాయుడు, నూతన గుండు పాలెం కింగ్స్ ఐడియల్ స్కూల్‌లో కరస్పాండెంట్ ఈశ్వరదేవి, హైస్కూల్‌లో జెడ్‌పిటిసి దంతులూరి శ్రీధర్ రాజు జెండా ఆవిష్కరణలు చేశారు. కశింకోట సెయింట్ జాన్స్ స్కూల్‌లో విద్యార్థులు చేసిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. స్కూల్ డైరెక్టర్ బత్తుల నోబుల్ కుమార్, బత్తుల అనురాధ పాల్గొన్నారు.

సబ్బవరం : స్థానిక మండల పరిషత్, తహశీల్దారు కార్యాలయాల్లో ఎంపీపీ బోకం సూర్యకుమారి రామునాయుడు, పోలీస్ స్టేషన్లో సిఐ పి.రంగనాథం, స్థానిక పిఎసిఎస్‌లో చైర్మన్ కాపుశెట్టి శేషుబాబు, సబ్బవరం సచివాలయం-2లో వైసిపి నేత కోటాన రాము, సచివాలయం-1లో సర్పంచ్ డి.ప్రసాదరావు, గురుకులంలో ప్రిన్సిపాల్ విజయ కుమార్, అంతకాపల్లిలో సర్పంచ్ నారాయణ మూర్తి, డిఎస్ఎన్ఎల్‌యులో ఉపకులపతి ప్రొఫెసర్ పి శ్రీసుధా జాతీయ జెండాలను ఎగరవేశారు. స్థానిక బిటిఆర్ డిఫెన్స్ అకాడమీ కాలేజీ ఆధ్వర్యంలో కాలేజీ నుండి ఎన్టీఆర్ సర్కిల్ వరకు 77 అడుగుల జాతీయ పతాకంతో ర్యాలీ నిర్వహించారు.

పరవాడ : పోలీసు స్టేషన్‌లో సిఐ పి.ఈశ్వరరావు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పైల వెంకట పద్మలక్ష్మి శ్రీనివాసరావు, తహసీల్దార్ కార్యాలయంలో జెడ్పీటీసీ పిఎస్ రాజు జెండా ఆవిష్కరణలు చేశారు. కార్యక్రమాల్లో పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పల నాయుడు, చుక్క రాము నాయుడు పాల్గొన్నారు.

చోడవరం : స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ వైసిపి కార్యాలయం, బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో జెండాలను ఆవిష్కరించారు. మార్కెట్ కమిటీ వద్ద మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్యారావు, గోవాడ సుగర్ ఫ్యాక్టరీ వద్ద ఎండి వి సన్యాసినాయుడు, పోలీసు స్టేషన్‌లో సీఐ బి శ్రీనివాసరావు, రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దారు బి తిరుమల బాబు, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ గాడి కాసు జెండా ఆవిష్కరణలు చేశారు.

అచ్చుతాపురం : స్థానిక రెవెన్యూ, మండల పరిషత్తు కార్యాలయాల వద్ద ఎమ్మెల్యే కన్నబాబు రాజు జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. జెడ్‌పి హైస్కూల్లో జెడ్పిటిసి సభ్యుడు రాము, ఎంపిపి కోన సంధ్య లచ్చంనాయుడు, పెదపాడులో మాజీ జెడ్‌పిటిసి జనపరెడ్డి శ్రీనివాసరావు, అచ్చిత డిగ్రీ కళాశాలలో కరెస్పాండెంట్ పల్లి శేఖర్‌రావు జాతీయ పతాకాలను ఎగరవేశారు. స్థానిక కైట్స్ విద్యా విహార్ స్కూల్లో విద్యార్థులు ప్రదర్శించిన జిమ్నాస్టిక్స్ పలువురుని ఆకట్టుకున్నాయి.


విన్యాసాలు చేస్తున్న కైట్ పాఠశాల విద్యార్థులు

కె.కోటపాడు : స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ రెడ్డి జగన్మోహన్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద సబ్ రిజిస్టర్ బంగారి వెంకటేశ్వరరావు, సిహెచ్‌సి వద్ద సూపరింటెండెంట్ శ్రీలక్ష్మి, లంకవానిపాలెం పంచాయితీ కార్యాలయం వద్ద ఆ గ్రామ సర్పంచ్ వేచలపు దొరబాబు, సబ్ స్టేషన్ వద్ద ఏఈ చంద్రశేఖర్ జెండాలను ఎగురవేశారు. సబ్ స్టేషన్ వద్ద జరిగిన కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు గండి నాయన బాబు ఎర్ర దేవుడులు పాల్గొన్నారు. చౌడువాడ, కె కోటపాడు, ఏ కోడూరు, కొరువాడ హైసూళ్లలోనూ పతాకావిష్కరణలు చేశారు.

దేవరాపల్లి : ఎంపీడీఓ, రెవెన్యూ కార్యాలయాలు, పీహెచ్సీ వద్ద ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి భాస్కరరావు, జడ్పీటీసీ కర్రి సత్యం, ఎంపీడీఓ సిహెచ్ సుబ్బలక్ష్మి, తహశీల్దారు ఎం.లక్ష్మి, వైద్యాధికారులు ఎస్. లలిత, పూజ్య మేఘన, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ డి.నాగేంద్ర, ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద ఇన్చార్జి ఎంఈఓ పడాల్ దాస్, పంచాయతీ వద్ద సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ మాలిబాబు జెండా ఆవిష్కరణలు చేశారు. డిప్యూటీ సీఎం క్యాంప్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణలో బూడి ముత్యాల నాయుడు సతీమణి రమణమ్మ స్థానిక సర్పంచ్ గొంప వరహాలమ్మ, జెడ్పిటిసి కర్రి సత్యం పాల్గొన్నారు.

వడ్డాది : బుచ్చయ్యపేట మండలం వడ్డాది కెజిబివి, జెడ్‌పి హైస్కూల్, కాలేజీ, బంగారుమెట్ట ఎంపీపీ స్కూల్ వద్ద జెండా ఆవిష్కరణలో ఎమ్మెల్యే కరణంధర్మశ్రీ, కెజిబివి ఎస్ఓ కోసూరి అన్నపూర్ణ, పిఎసిఎస్ అధ్యక్షులు సాయం రమేష్ పాల్గొన్నారు

రాంబిల్లి : టిడిపి మండల కార్యాలయంలో దూళి రంగనాయకులు, కసిరెడ్డి అప్పలస్వామి నాయుడు, కెజిబివిలో కళాశాల ప్రిన్సిపాల్ జి ప్రమీల జెండాలను ఆవిష్కరించారు.


జెండా ఆవిష్కరణలో పాల్గొన్న లంకవానిపాలెం సర్పంచ్

ఎన్‌టిపిసిలో...

పరవాడ : ఎన్టీపీసీ సింహాద్రి సదన క్రీడా మైదాన్‌లో హేచ్‌ఒపి సంజయ్ కుమార్ సిన్హా జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ సాధించిన వారికి పవర్ ఎక్సెల్ అవార్డ్‌లు, జిజిఎమ్. మెరిటోరియస్ అవార్డులు అందించారు. ప్రాజెక్ట్ హెడ్ సంజయ్ కుమార్ సిన్హా, సిజిఎమ్ బి.రామారావు, సిజిఎమ్ సిపిజి ఎస్ గోవింద రాజన్, జిఎమ్ డిపి పాత్ర, హేచ్‌ఆర్ డి రుమా డి శర్మ, డిప్యూటీ కమాండర్, సిఐఎస్ఎఫ్ విజేతలందరినీ అభినందించారు. అమృత వాటికలో మొక్కలు నాటారు.


సిపిఎం ఆఫీసు వద్ద జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న తేలయ్యబాబు

సిపిఎం కార్యాలయాల వద్ద...

అనకాపల్లి : స్థానిక సిపిఎం జిల్లా కార్యాలయం వద్ద సీనియర్ నాయకులు కాళ్ళ తేలయ్యబాబు జాతీయ జెండాను ఎగురవేశారు. సిపిఎం మండల కన్వీనర్ గంట శ్రీరామ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రుత్తల శంకరరావు మాట్లాడుతూ 200 ఏళ్ల పాటు పోరాడి బ్రిటిష్ వారిని తరిమికొట్టినట్లు చెప్పారు. నేడు ఆ పోరాట ఫలాలను, దేశ సంపదను మోడీ ప్రభుత్వంలో అధాని, అంబానీ వంటి బడా కార్పొరేట్లకు దోచి పెడుతుందని విమర్శించారు. భారతదేశాన్ని కాపాడటం కోసం మరో జాతీయ పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

కూరగాయల మార్కెట్ వద్ద

గాంధీ కూరగాయల మార్కెట్లో జరిగిన కార్యక్రమంలో వెంకటలక్ష్మి జెండా ఆవిష్కరణ చేశారు. నిత్యావసరాల వస్తువులు పెరుగుదలకు నిరసనగా కాయకూరలతో జెండాను అలంకరించారు. కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎ.బాలకృష్ణ, నాయుడు, శ్రీను, జి.సుభాషిణి, కెపి.కుమార్, బి.గోవింద్, కె.ఈశ్వరరావు, చలపతి, ధనలక్ష్మి పాల్గొన్నారు.

గాంధీ విగ్రహం వద్ద విప్లవ గీతాలు

అచ్యుతాపురం : మండలంలోని హరిపాలెం మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ఏపీ కౌలు రైతుల సంఘ జిల్లా కన్వీనర్ కె రామ సదాశివరావు, ప్రజానాట్యమండలి మండల కన్వీనర్ శరగడం కనుమ నాయుడు ఆధ్వర్యాన విప్లవ గీతాలను ఆలపించారు. మాజీ సర్పంచ్ కాండ్రేగుల సూర్యనారాయణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు కాండ్రేగుల అప్పారావు, మాజీ ఎంపీటీసీ కె.జోగినాయుడు పాల్గొన్నారు.

సిఐటియు ఆధ్వర్యాన :

మునగపాక రూరల్ : స్వాతంత్ర ఫలాలు అందరికీ అందినప్పుడే సంపూర్ణ స్వాతంత్రం సిద్ధించినట్లుని సిఐటియు జిల్లా కోశాధికారి వివి శ్రీనివాసరావు అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని తోటాడ గ్రామంలో గల సుందరయ్య శాఖా గ్రంథాలయం వద జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఆళ్ల మహేశ్వరరావు, కాండ్రేగుల రాము, దాడి రమణ బాబు, పొలమరశెట్టి భాగేశ్వరరావు, రాపేటి పరమేశ్వరరావు, ఆళ్ల సూరిబాబు, పెంటకోట జోగినాయుడు, ఆళ్ల నాగేశ్వరరావు, పొలమరశెట్టి ఆంజనేయులు, మళ్ళా సత్యన్నారాయణ పాల్గొన్నారు.

సబ్బవరం : స్థానిక శ్రీదుర్గామాంబ ముఠా కళాసీ సంఘం కార్యాలయం ఆవరణలో సిఐటియు మండల కార్యదర్శి ఉప్పాడ సత్యవతి జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు.



తోటాడలో జెండా ఆవిష్కరణ చేస్తున్న దృశ్యం

అబ్బురపరిచిన సాంస్కృతిక కార్యక్రమాలు

ప్రజాశక్తి- అనకాపల్లి : జిల్లా కేంద్రం అనకాపల్లి ఎన్టీఆర్ స్టేడియంలో మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా జరిగింది. జిల్లా ఇన్చార్జి మంత్రి పీడిక రాజన్నదొర జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి నృత్యాలు అందరి ప్రశంసలు అందుకున్నాయి. అనంతరం పశుసంవర్ధక, మత్స్య, గృహ నిర్మాణ, వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి, విద్య, స్త్రీ శిశు సంక్షేమ, ఎస్సీ, ఎస్‌టి, బిసి సంక్షేమ శాఖలు, ఉపాధి హామీ, గ్రామీణ నీటి సరఫరా, వైద్య, స్వచ్ఛ సర్వేక్షన్ (జీవీఎంసీ), పంచాయతీ, దేవాదాయ శాఖల శకటాలు, అగ్నిమాపక శాఖ వారి ప్రదర్శనలు అందరిని అబ్బురపరిచాయి. వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా అత్యుత్తమ సేవలందించిన వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులకు మంత్రి చేతులమీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు. ప్రదర్శించిన శకటాలలో ప్రథమ స్థానంలో వైద్య ఆరోగ్య శాఖ, ద్వితీయ, తృతీయ స్థానాలలో విద్యాశాఖ, పశు సంవర్ధక మత్స్య శాఖలు నిలిచాయి. ఈ కార్యక్రమంలో కలెక్టర్ రవి పఠాన్‌శెట్టి, ఎస్‌పి మురళీకృష్ణ, జాయింట్ కలెక్టర్ జాహ్నవి, అసిస్టెంట్ కలెక్టర్ స్మరణ్ రాజ్, డిఆర్ఓ అనిత, వివిధ శాఖల అధికారులు, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్పీ కార్యాలయంలో...

జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో ఎస్పీ మురళీకృష్ణ జాతీయ పతాకావిష్కరణ చేసి గౌరవ వందనం చేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీలు బి.విజయ భాస్కర్, పి.సత్యనారాయణ రావు, నర్సీపట్నం అదనపు ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, అనకాపల్లి డీఎస్పీ వి.సుబ్బరాజు, ఎస్సీ ఎస్టీ సెల్ డీఎస్పీ పి.శ్రీనివాసరావు, ఆర్మ్డ్ రిజర్వు డీఎస్పీ పి.నాగేశ్వరరావు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.


సాంస్కృతిక ప్రదర్శనలు ఇస్తున్న విద్యార్థులు


స్కాలర్ షిప్ అందజేస్తున్న అమ్మ ఛారిటబుల్ ట్రస్టు సభ్యులు

ట్రిపుల్ ఐటికి ఎంపికైన విద్యార్థికి స్కాలర్ షిప్

ప్రజాశక్తి-కె.కోటపాడు : మండలంలోని కొరువాడ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 2022-23 పదో తరగతి పరీక్షా ఫలితాల్లో మండలంలో ప్రథమ స్థానం సాధించి శ్రీకాకుళం ట్రిబుల్ ఐటికి ఎంపికైన గుల్లిపల్లి నానిని అమ్మ చారిటబుల్ ట్రస్ట్ రూ.5000 స్కాలర్ షిప్‌ను అందజేసింది. ఈ మేరకు చెక్కును పాఠశాల హెచ్ఎం కె.కమల కుమారి, ట్రస్టు చైర్మన్ గొంప వెంకటరావు, లెక్కల సత్యనారాయణ మాస్టార్ చేతుల మీదుగా మంగళవారం సదరు విద్యార్థి నానికి అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్టు చైర్మన్ వెంకటరావు మాట్లాడుతూ నానిని తమ ట్రస్టు దత్తత తీసుకుందని, ఆయన చదువుకున్నంత వరకు ప్రతి ఏటా స్కాలర్ షిప్‌ను అందజేస్తుందని చెప్పారు. హెచ్ఎం, ఉపాధ్యాయులు అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ మేనేజర్ సింగంపల్లి అర్జున, సభ్యులు ఆర్‌కె.నాయుడు, ఎంపిటిసి చీపురుపల్లి అచ్చిబాబు, సర్పంచ్ సింగంపల్లి నారాయణమూర్తి, ఉపాధ్యాయులు శుభాన్, రవి కిరణ్, గణపతి, దేముళ్ళ పిడి, విద్యార్థులు పాల్గొన్నారు.

క్యాష్ లెస్ యాప్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - కశింకోట : గ్రామపంచాయతీల్లో క్యాష్ లెస్ పేమెంట్స్ కొనసాగే విధంగా ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా మండలంలోని ఉగ్గినపాలెం గ్రామపంచాయతీలో మండల పరిషత్ అధ్యక్షురాలు కలగ లక్ష్మి క్యాష్ లైస్ యాప్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ విధానంలో ఆస్తి పన్ను, ఇంటి పన్ను, నీటి పన్ను, సహా ఏదైనా ఫోన్ పే, పేటీఎం, గూగుల్ పే, నెట్ బ్యాంకింగ్, డెబిట్ కార్డ్ ద్వారానే చెల్లింపులు చేయాల్సి ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ వి.రవికుమార్, సర్పంచ్ కలగ గున్నయ్య నాయుడు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎ.ఖాన్, పంచాయతీ కార్యదర్శి వివిఎస్ఎస్ హరనాథ్ పాల్గొన్నారు.

ఎస్ఇజెడ్ యూత్ ఆధ్వర్యంలో రక్తదానం

ప్రజాశక్తి అచ్యుతాపురం : ఎస్ఈజెడ్ యూత్ ఆధ్వర్యంలో మంగళవారం కాలనీలో 95 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఫస్ట్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది రక్తదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అడిగర్ల దేవుడు, లాలం జగదీష్, రాజన్న విజయ్ కుమార్, లాలము రామకృష్ణ, లాలము తాతబాబు, మహేష్, రాజబాబు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

కనీస పెన్షన్ రూ.9వేలు ఇవ్వాలని నిరసన

ప్రజాశక్తి-అనకాపల్లి

ప్రభుత్వ సంస్థలలో పని చేసి ఉద్యోగ విరమణ పొందిన కార్మికులకు కనీస పెన్షన్ రూ.9 వేల ఇవ్వాలని కోరుతూ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ అఖిలభారత కోఆర్డినేషన్ కమిటీ పిలుపుమేరకు మంగళవారం అనకాపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అనకాపల్లి మండల రెవెన్యూ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు సిహెచ్ రామారావు మాట్లాడుతూ డిఎ ఇవ్వాలని, పెన్షనర్‌కు, భార్యకి వైద్య సౌకర్యం అందించాలని, అందరికీ హయ్యర్ పెన్షన్ ఇవ్వాలని, రైల్వే ప్రయాణంలో సీనియర్ సిటిజన్ రాయితీ పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ సభ్యులు కెపి కుమార్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పెన్షనర్లు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షనర్లను ఆదుకునేందుకు ఎటువంటి సౌకర్యం కల్పించడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో కె తేలయ్య బాబు, కెవిఎస్ సుబ్బరాజు, పి రాజారావు తదితరులు పాల్గొన్నారు.



నిరసన కార్యక్రమం చేస్తున్న పెన్షనర్స్




జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి రాజన్న దొర చేతుల మీదుగా అవార్డులు అందుకుంటున్న డిఎంహెచ్ఓ డాక్టర్ హేమంత్, డిఇఒ వెంకట లక్ష్మమ్మ, జిల్లా పశుసంవర్థకశాఖ అధికారి ప్రసాదరావు, బిసి వెల్ఫేర్ డీడీ రాజేశ్వరి, చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ రామారావు, డిపిఆర్ఓ సాయిబాబా (ఎడమ నుండి కుడి వైపునకు)

ఉత్తమ సేవకులకు అవార్డుల ప్రదానం

ప్రజాశక్తి- అనకాపల్లి

స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని జిల్లాలోని వివిధ శాఖలలో పనిచేసిన పలువురు అధికారులకు, ఉద్యోగులకు జిల్లా ఇన్ఛార్జి మంత్రి పీడిక రాజన్న దొర, కలెక్టర్ రవి పఠాన్ శెట్టి చేతుల మీదుగా ప్రశంస పత్రాలను అందజేశారు. స్థానిక మున్సిపల్ స్టేడియంలో మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో నర్సీపట్నం ఆర్డిఓ హెచ్‌వి జయరాం, సిపిఒ జి రామారావు, డిఎల్‌డిఓ ఎస్.మంజుల వాణి, జిల్లా పంచాయతీ అధికారి ఆర్ శిరీష రాణి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ హేమంత్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ఎస్ త్రినాథ రావు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి జీఎం శ్రీధర్, డిప్యూటీ పబ్లిక్ హెల్త్ ఇంజనీర్ బి మహేశ్వర్, బీసీ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ కె రాజేశ్వరి, అగ్రికల్చర్ ఏడి రవీంద్ర, డిపిఆర్‌సి జిల్లా కోఆర్డినేటర్ ఈ నాగలక్ష్మి, డిపిఆర్ఈఓ కె.వీర్ నాయుడు, ఏపిసిఎన్ ఎఫ్‌డిపిఎం సిహెచ్ లచ్చన్న, జిల్లా మత్స్యశాఖ అధికారి పి లక్ష్మణరావు, డిఎహెచ్ఓ బి ప్రసాద్ రావు, జిల్లా వ్యవసాయ అధికారి బి మోహనరావు, ఏపిఎంఐపి డిఎంఐఓ జీవి.లక్ష్మి, జిల్లా సహకార శాఖ అధికారి పిఎన్ఎల్ కిరణ్ కుమారి, డిసిహెచ్ఎస్ డాక్టర్ పి.శ్రావణ్ కుమార్, జిల్లా అగ్రి ట్రేడ్ మార్కెట్ మేనేజర్ బి రవి కిరణ్, జిఎస్‌డబ్ల్యూఎస్ ఎం ఉదయశ్రీ, డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ బి.లక్ష్మీపతి, జిల్లా విద్యాశాఖ అధికారి ఎం వెంకట లక్ష్మమ్మ, జిల్లా అటవీ శాఖ అధికారి జి లక్ష్మణ్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జి.ప్రభాకర్ రావు, రోడ్లు భవనాలు శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సిహెచ్ఎస్ఆర్‌వి రమేష్, జిల్లా ట్రెజరీ అధికారి వివిఎల్ సుభాషిణి, వాటర్ రిసోర్స్ డిపార్ట్మెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ త్రినాథ్ ప్రశంస పత్రాలు అందుకున్న వారిలో ఉన్నారు.



అవార్డులు అందుకుంటున్న కె.కోటపాడు తహశీల్దారు రమేష్‌బాబు, బుచ్చయ్యపేట ఎపిఎం బాలరాజు, హెడ్ కానిస్టేబుల్ అర్జున

బుచ్చయ్యపేట : ఏపీఎం బాలరాజుకు, పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న అర్జునకు అనకాపల్లి జిల్లా కేంద్రంలో ప్రశంసాపత్రాలను అందజేశారు.

కె.కోటపాడు : మండల తహసీల్దార్ రమేష్ బాబుకు ఉత్తమ అధికారిగా డిప్యూటీ సిఎం పి.రాజన్నదొర చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఇంకా వెటర్నరీ ఏడి కార్యాలయ లైవ్ స్టాక్ అసిస్టెంట్ సమీరా బేగం, ఉపాధి హామీ ఈసీ రామునాయుడు, టిఏ సత్యనారాయణ, సిఆ లక్ష్మి, ఎఫ్ఏలు సాయి, అక్కునాయుడు, సింహాచలం ఉత్తమ ప్రతిభా పురస్కారాలు అందుకున్నారు.

అచ్యుతాపురం : ఎపిఇపిడిసిఎల్ అచ్యుతాపురం సబ్ స్టేషన్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.కృష్ణకు సంస్థ సిఎండి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందజేశారు.

ముఠా కార్మికుల సమస్యలు పరిష్కరించాలని

గాంధీ విగ్రహాలకు వినతులు


గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న ముఠా కార్మికులు

ప్రజాశక్తి-అచ్యుతాపురం

ముఠా కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ముఠా కార్మిక సంఘం రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా మంగళవారం అచ్యుతాపురం మండల కాంప్లెక్స్ పరిధిలోని గాంధీ విగ్రహానికి, ఎస్ఇజెడ్ పునరవాస కాలనీలో గాంధీ విగ్రహానికి ముఠా కార్మిక సంఘ ప్రతినిధులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు కె.సోమునాయుడు గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సోమునాయుడు, యూనియన్ జిల్లా నాయకులు రాజన్న సత్తిబాబు మాట్లాడుతూ 12 గంటలు పని చేసినప్పటికీ పిఎఫ్, గ్రాట్యుటీ, ఇన్సూరెన్స్, సంక్షేమ పథకాలు అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముఠా కార్మికులకు ఏ చట్టం అమలు కాలేదని, పని భద్రత, గుర్తింపు కార్డులు, పిఎఫ్, ఈఎస్ఐ, పింఛనుతో కూడిన సమగ్ర చట్టం చేయాలని కోరారు. ప్రమాదంలో, అనారోగ్యంతో మరణించిన ముఠా, రిక్షా కార్మిక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పి.నర్సింగరావు, ఎల్.సత్యనారాయణ, కె.అచ్చం నాయుడు, చంటి, సత్తిబాబు పాల్గొన్నారు.

రాంబిల్లి : ముఠా కళాశాల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మహాత్మా గాంధీ విగ్రహానికి పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు జి దేవుడు నాయుడు ముఠా కార్మికులు సమర్పించారు. ఈ సందర్భంగా దేవుడు నాయుడు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 77 ఏళ్ల అవుతున్న, ముఠా కళాశాల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. వెల్ఫేర్ బోర్డు, సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలని కోరారు. సమస్యలు పరిష్కరించకపోతే సీఎం క్యాంప్ ఆఫీస్ వద్ద రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చింతకాయల శివాజీ, ఉపాధ్యక్షులు ఎన్ నారాయణరావు, సిహెచ్ సూరన్న, ముఠా సంఘం నాయకులు ఎం చిన్న, సూకరాజు, నారాయణరావు, సత్తియ్య, ఆది బాబు తదితరులు పాల్గొన్నారు.


రాంబిల్లిలో వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

విభిన్న ప్రతిభావంతుల ఆశ్రమ పాఠశాలకు సరుకుల వితరణ

ప్రజాశక్తి-అచ్యుతాపురం

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా అచ్యుతాపురం మండల వికలాంగుల ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు ఒక నెల రోజులకు సరిపడా నిత్యవసర సరుకులను విశాఖ స్టీల్ ప్లాంట్‌లోని శ్రీచైతన్య కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది కలిసి నిత్యవసర సరుకులను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా విభిన్న ప్రతిభావంతులు జాతీయ గీతాల అలరించారు. జాతీయ నాయకుల వేషధారణ, ఆట పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో జాతీయ అవార్డు గ్రహీత పిఎస్‌టి పట్నాయక్ పాల్గొన్నారు.


టగ్ ఆఫ్ వార్ ఆడుతున్న మహిళలు

సిఐటియు ఆధ్వర్యంలో ఆటా పాట

ప్రజాశక్తి-మునగపాక రూరల్

స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక ప్రజా సంఘాల కార్యాలయం ఆవరణలో ఆటపాట కార్యక్రమాలు మంగళవారం ఉత్సాహంగా జరిగాయి. మహిళా కార్మికులకు మ్యూజికల్ చైర్, టగ్ ఆఫ్ వార్, లెమన్ అండ్ స్పూన్ తదితర ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సిఐటియు జిల్లా కోశాధికారి వివి శ్రీనివాసరావు ప్రారంభిస్తూ కార్మికులకు ఆటవిడుపుగా స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఈ క్రీడా సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఆళ్ల మహేశ్వరావు, పెంటకోట హేమలత, కే లక్ష్మి, మద్దాల జయ పద్మ, ఆడారి పూర్ణ కుమారి, కాండ్రేగుల సత్యవతి, మైచర్ల రాణి, మొల్లి లక్ష్మి, దొక్కా శివ గణేష అమ్మ, రమణమ్మ, ముచ్చకర్ల లావణ్య, ఎల్లపు మంగ పాల్గొన్నారు.

ఆర్మీ ఉద్యోగి మానసకు సన్మానం


మానసను సన్మానిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-కశింకోట : 2021లో రక్షక దళం (ఇండియాన్ ఆర్మీ)లో చేరిన కశింకోట మండల సోమవారం గ్రామానికి చెందిన కంఠపురెడ్డి మానసను 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి, సోమవరం గ్రామ మాజీ సర్పంచ్ గొంతిని శ్రీనివాసరావు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామం నుండి ఆర్మీలో చేరిన మొట్టమొదటి మహిళ మానసని చూస్తాంటే చాలా గర్వంగా ఉందని చెప్పారు. డ్యూటీలో మరింత ఉన్నత స్థాయికి ఎదగి గ్రామానికి, మన రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొంతిని నాగరత్నం, పాల సంఘం అధ్యక్షులు గూడూపు ప్రకాష్, గొంతిని నాయుడుబాబు, తాడేలు సూరిబాబు, నారిపల్లి ప్రసాద్, కర్రి నాగశత్యాశ్రీను పాల్గొన్నారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



నర్సీపట్నంలో జాతీయ పతకావిష్కరణలోఎమ్మెల్యే గణేష్

77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పలు ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, పాఠశాలల వద్ద మువ్వన్నెల జెండా రెపరెపలాడింది.

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్: నర్సీపట్నం తహశీల్దార్ కార్యాలయం వద్ద అధికారులు, నేతలు, విద్యార్థుల సమక్షంలో త్రివర్ణ పతాకాన్ని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ఎగురవేశారు. ఎస్ఐ నారాయణరావు ఆధ్వర్యంలో టౌన్ పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. నియోజకవర్గ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు జాతీయ గీతాలను ఆలపించారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణేష్ మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగఫలంగా మనకు స్వాతంత్ర్య సిద్ధించిందన్నారు కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ వనిటి రామకృష్ణ, తహశీల్దార్ ఎమ్మార్వో అన్నాజీరావు, పలువురు నాయకులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

కోటవురట్ల: మండల కేంద్రంలో మండల పరిషత్, తహశీల్దార్ కార్యాలయాలు, ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద జాతీయ పతాకాన్ని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు ఆవిష్కరించారు, అదేవిధంగా పలు గ్రామాల్లో సర్పంచులు జెండాను ఆవిష్కరించారు, కార్యక్రమంలో ఎంపిపి అప్పలనాయుడు, ఎంపిడిఒ కాశీ విశ్వనాథరావు, తాహశీల్దారు జానకమ్మ, జెడ్‌పిటిసి ఉమాదేవి, మాజీ ఎమ్మెల్సీ డివి సూర్యనారాయణ రాజు, వైస్ ఎంపిపిదత్తుడు రాజు, కళాశాల ప్రిన్సిపల్ కొండబాబు, ఉప తహశీల్దార్ సోమశేఖర్, ఇఒపిఆర్‌డి సుబ్రహ్మణ్యం పలువురు అధికారులు,నాయకులు పాల్గొన్నారు.

మాడుగుల: మాడుగుల కోర్టులో జూనియర్ సివిల్ జడ్జి శివకిరణ్, గాంధీ పార్కు వద్ద తహసీల్దార్ రత్నం, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ దామోదర్‌నాయుడు, విజ్ఞాన్ పాఠశాలలో టిడిపి నేత పైలా ప్రసాదరావు, డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ శాస్త్రి, పిఎసిఎస్‌లో అధ్యక్షులు వెంకటరావు జాతీయ పతాకావిష్కరణ చేశారు. వివిధ ప్రభుత్వ కార్యాలయాలు,పాఠశాలల్లో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు జరిగాయి.

నక్కపల్లి : మండలంలోని తహసీల్దార్ కార్యాలయం, మండల పరిషత్, రెసిడెన్షియల్ పాఠశాల, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, సిహెచ్‌సి వద్ద జాతీయ జెండానుఎమ్మెల్యే గొల్ల బాబూరావు ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద మొక్కలు నాటారు. తహసీల్దార్ అంబేద్కర్, ఎంపిపి రత్నం, జెడ్‌పిటిసి కాసులమ్మ, వైస్ ఎంపిపి నానాజీ, సర్పంచ్ జయ రత్నకుమారి, వైసిపి మండల శాఖ అధ్యక్షులు శీరం నరసింహమూర్తి, నక్కపల్లి పిఎసిఎస్ పర్సన్ ఇన్చార్జి తాతారావు, ఎఒ సీతారామరాజు,. ఎఒపిఆర్‌డి వెంకటనారాయణ, ఎంఇఒ నరేష్, సిహెచ్‌సి సూపరింటెండెంట్ ఈశ్వర్ ప్రసాద్ పాల్గొన్నారు. పంచాయతీ కార్యాలయాలు వద్ద సర్పంచ్‌లు, పాఠశాలల్లో పేరెంట్స్ కమిటీ చైర్మన్‌లు , నక్కపల్లి వైసీపీ కార్యాలయం వద్ద రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, నక్కపల్లి మోటార్ యూనియన్ కేంద్రం వద్ద కాంగ్రెస్ నేతలు మేడేటి శంకర్, యూనియన్ అధ్యక్షులు నానాజీ, న్యాయంపూడిలో విశాఖ డెయిరీ డైరెక్టర్ రెడ్డి రామకృష్ణ జాతీయ జెండాలను ఆవిష్కరించారు

ఆకట్టుకున్న గురుకుల విద్యార్థుల ప్రదర్శనలు

స్థానిక గురుకులంలో ప్రిన్సిపల్ సువర్ణ ఆధ్వర్యంలో విద్యార్థుల ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. జాతీయ జెండా చేతబట్టి చేసిన నృత్యాలు, దేశభక్తి గీతాలు అలరించాయి .ఎమ్మెల్యే బాబూరావు విద్యార్థులను అభినందించి బహుమతులు అందజేసారు

కొత్తకోట: రావికమతం మండలంలో వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. కొత్తకోట సర్కిల్ కార్యాలయంలో సిఐ సయ్యద్ ఇలియాస్ మహమ్మద్, మండల పరిషత్, తహసీల్దార్ కార్యాలయాల వద్ద ఎంపిపి పైలా రాజు, రాజు, తహసీల్దార్ మహేశ్వరరావు, ఎంపిడిఒ వెంకన్నబాబు, పిఎసిఎస్ వద్ద డిసిఎంఎస్ డైరెక్టర్ సత్యదేవ్, ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద సిడిపిఒ ఉషారాణి, కొత్తకోట హైస్కూల్లో హెచ్‌ఎం. నాగేశ్వరరావు, చైర్మన్ అడ్డూరి నానాజీ, రావికమతం హైస్కూల్.లో మండల కన్వీనర్ జగన్నాధరావు, చైర్మన్ ప్రసాద్, అర్జాపురం హైస్కూల్లో వైస్ ఎంపిపి భవానీ ప్రసాద్, జడ్పీ హైస్కూల్లో బిజెపి నేత గళ్ళ రాజేశ్వరరావు,



నక్కపల్లిలో జాతీయ జెండా ఎగరేస్తున్న ఎమ్మెల్యే బాబూరావు

పంచాయతీ కార్యాలయాలు వద్ద ఆయా సర్పంచ్‌లు కొన లోవరాజు, పందల దేవ, గెంజి మంగ, మోదినాయుడు వజ్రపు లీలాశివ, కొత్తకోట జూనియర్ కళాశాల వద్ద ప్రిన్సిపాల్ సాయికుమార్, కమిటీ చైర్మన్ రాము, హైస్కూల్స్, ఎంపీపీ పాఠశాల, యూపీ స్కూల్ వద్ద ఆయా గ్రామాల హెచ్‌ఎం, పాఠశాల కమిటీ చైర్మన్లు జాతీయజెండాను ఎగరవేశారు.కొత్తకోట, రావికమతం, టి అర్జాపురం హైస్కూళ్లలో భరతమాత, స్వాతంత్ర్యోద్యమ నేతల వేషధారణలో విద్యార్థులు అలరించారు. కొత్తకోట పిఎస్ఆర్ఎం జెడ్‌పి హైస్కూల్లో 800పైగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజా ప్రతినిధులు భారీ ర్యాలీ చేశారు. వివిధ ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.కొత్తకోట జూనియర్ కళాశాలలో ప్రతి గ్రూపులో అత్యధిక మార్కులు వచ్చిన విద్యార్థులకు మెడికల్ షాప్ యజమాని గ్రంధి కామేష్ డిక్షనరీ, అట్టలు, పెన్నులు అందించారు.

గొలుగొండ : మండల రెవెన్యూ కార్యాలయం వద్ద డిటి ఆనందరావు, ఎస్ఇబి కార్యాలయం వద్ద సిఐ రాజారావు, పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్ఐ అప్పారావు, దేముడు, కేడిపేట పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐఉపేంద్ర, గొలుగొండ రెసిడెన్షియల్ కాలేజీలో చైర్మన్ ద్వారకారాణి, ఏఎల్‌పురం మేజర్ పంచాయతీ కార్యాలయం వద్ద వైసిపి జిల్లా ఎస్‌సి సెల్ అధ్యక్షురాలు లోచల సుజాత జాతీయ జెండాలను ఆవిష్కరించారు. మండలంలో పలు పాఠశాలలో ఆయా గ్రామాల సర్పంచులు జాతీయజెండాలను ఆవిష్కరిచారు. చిన్నారులకు పెద్దలకు స్వీట్స్ అందజేశారు. ఎంపిపి మణి కుమారి పలువురు సర్పంచులు, ఎంపిటిసిలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

రోలుగుంట : మండల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కె.వరహాలబాబు, మండల పరిషత్ వద్ద ఎంపిపి యర్రంశెట్టి శ్రీనివాసరావు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ నాగకార్తీక్ ఆధ్వర్యంలో, స్థానిక పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ వరలక్ష్మి, జిల్లా పరిషత్ పాఠశాలల్లోను, బుచ్చంపేట పాఠశాలలో హెచ్‌ఎం ఎ.శేఖర్ ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. పలు పాఠశాలల్లో విద్యార్థుల విన్యాసాలు అలరించాయి.

ఏటా జాతీయ జెండాకు గండమే!

నర్సీపట్నం టౌన్ : నర్సీపట్నం రెవిన్యూ డివిజనల్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణలో కొన్నేళ్లుగా ఏదోఒక రూపంలో అడ్డంకులు ఎదురౌతూనే ఉన్నాయని పలువురు అంటున్నారు. పలువురు సబ్ కలెక్టర్లు, ఆర్‌డిఒల ఆధ్వర్యంలో జాతీయ పతాకావిష్కరలు జరగ్గా, ప్రతిసారీ ఏదో ఒక ఇబ్బంది ఉంటోంది. జెండాకర్ర నుంచి రాలిపోవడం, కట్టిన తాడు తెగిపోవడం, జెండా ఆవిష్కరణ సమయంలో ముడి వీడకపోవడం వంటి పలు సమస్యలు ఉత్పన్నమౌతూనే ఉన్నాయి. తాజాగా ఈ ఏడాది కూడా పాత పరిస్థితులే పునరావృతమయ్యాయి. ఆర్‌డిఒ జయరాం జెండాఆవిష్కరించే సమయంలో జెండాకు కట్టిన ముడి వీడలేదు. దీంతో ఆయన అసహనానికి గురికాగా, తాడు సాయంతో జెండాను కిందకు దింపి, ముడివిప్పి ఎగరేసిన తర్వాత పైకి కట్టారు. కొన్నేళ్లుగా ఏటా ఇదే పరిస్థితి నెలకొంటుండడంపై పలువురు స్పందిస్తూ, సబ్‌కలెక్టరేట్ సిబ్బందికి జెండా కట్టడంపై ముందస్తుగా శిక్షణ ఇప్పిస్తే మంచిదని అభిప్రాయపడుతున్నారు.



ముడి విప్పేందుకు జెండాను కిందకు దించుతున్న ఆర్‌డిఒ

మాజీ సైనికులకు సత్కారం

ప్రజాశక్తి-రోలుగుంట : స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక శ్రీసిద్ధి వినాయక సంఘం ఆధ్వర్యంలో ఐదుగురు విశ్రాంత సైనికులను దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. రిటైర్డు ఆర్మీ ఉద్యోగి మడ్డు తమ్మునాయుడును రైతు సంఘం నాయకులు మడ్డు సత్యనారాయణ(గైరమ్మ) పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు.

వంద అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ

నర్సీపట్నం టౌన్ : 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్థానిక సిఎంఆర్ షాపింగ్ మాల్ మేనేజర్ ఖాసీం ఆధ్వర్యంలో , షాపింగ్‌మాల్ నుంచి అబీద్ సెంటర్ వరకు 100 అడుగుల భారీ జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ మినీ స్టేడియంలోజాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేనేజర్ ఖాసీం మాట్లాడుతూ సిఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ ఆదేశాల మేరకు 100 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ చేశామన్నారు



సిఎంఆర్ షాపింగ్ మాల్ ఆధ్వర్యంలో భారీ జెండాతో ర్యాలీ

శ్రీప్రకాష్ విద్యాసంస్థలో...



ఎన్ఎస్ఎస్ క్యాడెట్ల గౌరవ వందనం స్వీకరిస్తున్న సిఐ

పాయకరావుపేట : స్థానిక శ్రీప్రకాష్ విద్యాసంస్థలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు పట్టణ సిఐ పి.అప్పలరాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులందరూ చిన్నప్పటినుంచే దేశభక్తిని పెంపొందించుకోవాలని, స్వాతంత్ర్య ఉద్యమ ఘట్టాలను తెలుసుకొని, స్ఫూర్తి పొందాలన్నారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాని సాధనకు క్రమశిక్షణ,పట్టుదలతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎన్‌సిసి. విద్యార్థుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వివిఎస్. భానుమూర్తి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. వీర్రాజు పాల్గొన్నారు. మండలంలోని గ్రామ ప్రభుత్వ, పంచాయతీ కార్యాలయాలు, పాఠశాలల వద్ద స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

దీక్షా శిబిరం వద్ద జెండా ఆవిష్కరణ



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న గిరిజనులు

ప్రజాశక్తి -కోటవురట్ల: రహదారి, పాఠశాల సౌకర్యం కల్పించాలంటూ 40 రోజులుగా దీక్షలు చేస్తున్న అణుకు గిరిజనులు, మంగళవారం దీక్ష శిబిరం వద్ద 77వ స్వాతంత్ర దినోత్సవాన్ని నిర్వహించారు జాతీయజెండాను ఆవిష్కరించారు. జిల్లా సిపిఎం నాయకులు అప్పలరాజు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 76 ఏళ్లు పూర్తయినా, నేటికీ కనీస మౌలిక సౌకర్యాలు లేక గిరిజనం అల్లాడడం, దీనిపై ఆందోళన, దీక్షలు చేసినా ప్రభుత్వం, అధికారులు పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. పలువురు గిరిజన నేతలు, సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

రహదారి విస్తరణపై అపోహలు వద్దు

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్: నర్సీపట్నం అబీద్ సెంటర్ నుంచి పెదబొడ్డేపల్లి వరకు చేపట్టనున్న ప్రధాన రహదారి విస్తరణ పనులపై ప్రజలు అపోహలు మానుకోవాలని ఎమ్మెల్యే ఉమాశంకర్‌గణేష్ అన్నారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ భవిష్యత్ తరాల కోసం నర్సీపట్నం ప్రధాన రోడ్డు విస్తరణ కచ్చితంగా జరిగి తీరుతుందని స్పష్టం చేశారు. అవసరమైతే భూసేకరణ చేసి విస్తరణ చేపడతామన్నారు. విస్తరణకు అంగీకరించిన భవన యాజమానులు, వ్యాపారస్తులతో ఈ నెల 17న సమావేశం ఏర్పాటు చేయనున్నామన్నారు. రోడ్డు విస్తరణ ఆపాలని హైకోర్టు ఎక్కడా చెప్పలేదన్నారు. రోడ్డు విస్తరణ చేపట్టినట్లు అయితే ఒప్పించి పిడిఆర్ బాండ్లు ఇవ్వాలని, లేదా స్థలాలు కేటాయించాలని మాత్రమే చెప్పిందన్నారు. ఇప్పటికే నిర్వాసిత భవన యాజమానులను కలిసి పిడిఆర్ బాండ్ల వల్ల కలిగే ఉ ప్రయోజనాలను వివరించామన్నారు. దాదాపు వంద మంది భవన యాజమానులు రహదారి విస్తరణకు అంగీకరించారని, వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, వైసిపి మున్సిపాలిటీ అధ్యక్షులు ఏకా శివ, సచివాలయాల కన్వీనర్ తమరాన శ్రీను, అయ్యారక కార్పొరేషన్ డైరెక్టర్ సరి శ్రీనివాసరావు, ముస్లిం సంచార జాతుల స్టేట్ డైరెక్టర్ చోటి పాల్గొన్నారు.

వైద్యసేవలపై పెదవి విరుపు

ప్రచార ఆర్భాటం.. సేవలు నామమాత్రం

ప్రజాశక్తి-మాడుగుల : ఆర్భాటంగా ప్రచారం చేసి, నామమాత్రపు వైద్యసేవలతో అయిందనిపించారని మంగళవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక భారత నిర్మాణ సంస్థ, పెందుర్తి స్టార్ క్లినిక్ అండ్ డయాగ్నొస్టిక్ సెంటర్ అధ్వర్యంలో విశాఖ డెయిరీ వద్ద వద్ద వైద్య శిబిరం నిర్వహణపై నిర్వాహకులు ప్రచారం జోరుగా నిర్వహించారు థైరాయిడ్, కిడ్నీ, లివర్, ఛాతీ సంబంధిత సమస్యలకు వైద్యసేవలు అందిస్తామంటూ ప్రచారం చేసి, తీరా శిబిరానికి వచ్చిన రోగులకు బిపి, సుగర్, ఎముకల పరీక్షలు మాత్రమే చేశారని పలువురు అసంతృప్తిగా వెనుదిరిగారని అంటున్నారు. గతంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించిన సంస్థ ఇలా చేసిందేమిటని పలువురు వాపోయారు.

రక్తదాన శిబిరానికి స్పందన

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్ : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. ప్రముఖ వ్యాపారవేత్త వెలగా నారాయణరావు శిబిరాన్ని ప్రారంభించి, మొదటగా రక్తదానాన్ని చేశారు.. విశాఖపట్నం రోటరీ బ్లడ్ బ్యాంక్ ద్వారా నర్సీపట్నం పరిసర ప్రాంతాల నుండి స్వచ్ఛందంగా విచ్చేసిన రక్తదాతలు నుండి 77 యూనిట్లు రక్తాన్ని సేకరించారు. కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ మాలే మహేష్‌కుమార్, సెక్రటరీ వై శ్రీనివాసరావు, ట్రెజరర్ కొండల రాయుడు, ఫాస్ట్ ప్రెసిడెంట్ సుధాపల్లి అప్పలరాజు, సెక్రటరీ నాగేంద్ర రాజు, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమానికి చైర్మన్లుగా జాలుమూరి రాజ్‌కుమార్, వూడా సూర్యారావు వ్యవహరించారు. రక్తదాతలకు ధ్రువీకరణ పత్రాలు,పండ్ల రసాన్ని అందజేశారు.

ప్రభుత్వ రంగ సంస్థల్లో త్రివర్ణ పతాక రెపరెపలు



పోర్టులో గౌరవ వందనం స్వీకరిస్తున్న చైర్మన్ అంగముత్తు

విశాఖలోని ప్రభుత్వ రంగ సంస్థల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆయా సంస్థల ప్రగతిని అతిథులు వివరించారు. పోలీసు, భద్రతా సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా తలపెట్టిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

–ప్రజాశక్తి విలేకర్ల యంత్రాంగం



గౌరవ వందనం స్వీకరిస్తున్న డిఆర్ఎం సౌరభ్ ప్రసాద్

వైజాగ్ పోర్టులో..

ప్రజాశక్తి- ఎంవిపి.కాలనీ : 77వ స్వాతంత్ర దినోత్సవాన్ని విశాఖపట్నం పోర్టు అథారిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పోర్టు ఛైర్మన్ డాక్టర్ ఎం.అంగముత్తు జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం సిఐఎస్ఎఫ్ జవానుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. పోర్టు స్టేడియంలో నిర్వహించిన ఈ వేడుకల్లో పోర్టు ఉన్నతాధికారులు, సిబ్బంది, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోర్టు ఛైర్మన్ అంగముత్తు మాట్లాడుతూ గత ఏడాది పోర్టు రికార్డు స్థాయిలో సరుకు రవాణా చేసిందని గుర్తు చేశారు. భవిష్యత్తులో ఆ రికార్డులను అధిగమించి సరుకు రవాణాలో నూతన రికార్డును నెలకొల్పేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం పోర్టులో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. చిత్రలేఖనం, వక్తృత్వ, క్విజ్ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందించి అభినందించారు.పోర్టు డిప్యూటీ ఛైర్మన్ దుర్గేష్ కుమార్ దూబె, చీఫ్ విజిలెన్స్ అధికారి స్వామి, కార్యదర్శి వేణుగోపాల్ పాల్గొన్నారు.

డ్రెడ్జింగ్ కార్పొరేషన్‌లో..

నగరంలోని డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యాలయంలో జరిగిన వేడుకల్లో కెప్టెన్ ఎస్.దివాకర్ జాతీయ జెండాను ఎగురవేశారు. సంస్థ ప్రగతిని వివరించారు.



డిసిఐలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న కెప్టెన్ దివాకర్

నేవీలో..

తూర్పు నౌకాదళ కమాండ్‌లోనూ వేడుకలు ఘనంగా జరిగాయి. వైస్ అడ్మిరల్ రాజేష్ పెంధార్కర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. దేశ భద్రతలో నేవీ పాత్రను గుర్తు చేశారు. మరింత అంకిత భావంతో పనిచేసి దేశాభివృద్ధిలో భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు.

ఎపిఇపిడిసిఎల్‌లో...

సీతమ్మధార : ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో సంస్థ సిఎమ్‌డి పృథ్వీతేజ్ ఇమ్మడి జాతీయ జెండాను ఎగురవేశారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన 66 మంది ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు బి.రమేష్‌ప్రసాద్, డి.చంద్రం, ఎవివి. సూర్య ప్రతాప్, అనుసూరి రాధిక పాల్గొన్నారు.

భెల్ యూనిట్‌లో..

గాజువాక : విశాఖ భెల్ యూనిట్‌లో బిహెచ్ఇఎల్ జిఎం ఎస్.జితేందర్‌రెడ్డి, సీనియర్ ఉద్యోగి జిటిపి ప్రకాష్ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ, భెల్ విశాఖ యూనిట్ గత ఏడాది రూ.221 కోట్ల టర్నోవర్ సాధించగా, ఈ ఏడాది రూ.500 కోట్లు లక్ష్యంగా తీసుకున్నట్లు తెలిపారు.

రైల్వేలో..

ఈస్ట్‌కోస్ట్ రైల్వే వాల్తేరు డివిజన్‌లో స్వాతంత్ర్య సంబరాలకు తాటిచెట్లపాలెంలోని రైల్వే ఫుట్‌బాల్ గ్రౌండ్ వేదికైంది. డివిజనల్ రైల్వే మేనేజర్ సౌరభ్ ప్రసాద్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్, సివిల్ డిఫెన్స్ సిబ్బంది గౌరవ వందనాన్ని స్వీకరించారు. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద వాల్తేరు డివిజన్‌లోని పదిహేను స్టేషన్ల పునరాభివృద్ధికి తొలుత కృషి చేస్తున్నామన్నారు. ఎడిఆర్ఎం (ఇన్‌ఫ్రా) సుధీర్ కుమార్ గుప్తా, ఎడిఆర్ఎం (ఆపరేషన్స్) మనోజ్ కుమార్ సాహూ, మంజు శ్రీ ప్రసాద్ పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్‌లో...

ఉక్కునగరం : ఉక్కునగరంలోని త్రిష్ణా మైదానంలో స్టీల్ ప్లాంట్ సిఎమ్‌డి అతుల్‌భట్ జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం సిఐఎస్ఎఫ్ జవాన్ల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్టీల్ ప్లాంట్ ప్రగతిపై ప్రత్యేక దృష్టి సారించామని చెప్పారు. ప్రస్తుత సంక్షోభం నుంచి స్టీల్ ప్లాంట్‌ను బయటకు తీసుకురావడానికి ప్రత్యామ్నాయ మార్గాలను వివరించారు. ప్రతికూల పరిస్థితుల్లోనూ స్టీల్‌ప్లాంట్ అనేక జాతీయ స్థాయి అవార్డులను సాధించిందని గుర్తుచేశారు. కార్యక్రమంలో డైరెక్టర్లు డీకే మహంతి, ఏకే బగ్చి, ఎస్సీ పాండే, ఎస్ కరుణరాజు, తదితరులు పాల్గొన్నారు.



సిఐఎస్ఎఫ్ జవాన్ల గౌరవవందనం స్వీకరిస్తున్న స్టీల్ సిఎమ్‌డి

సందడిగా జెండా పండగ



వి సెజ్‌లో స్వాతంత్ర్య వేడుకల్లో జెడిసి రోషిణి అపరంజి

వి సెజ్‌లో

ఉక్కునగరం : విశాఖపట్నం స్పెషల్ ఎకనామిక్ జోన్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జాయింట్ డెవలప్‌మెంట్ కమిషనర్ రోషిణి అపరంజి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. తొలుత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం జెండాను ఆవిష్కరించారు. అధికారులతో కలిసి మొక్కలు నాటారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ సెజ్‌ల పనితీరు పురోగతిలో ఉందన్నారు. ఈ ఏడాది ఏప్రిల్ – జూలై మధ్య రూ.50,195 కోట్ల ఎగుమతి టర్నోవర్ సాధించామన్నారు. విధుల్లో ఉత్తమ పనితీరు కనబరిచిన వారిని అభినందించారు.



సినర్జీస్‌లో జెండా వందనం చేస్తున్న ఎండీ సాంబశివరావు

సినర్జీస్‌లో..

దువ్వాడ వి సెజ్‌లో సినర్జీస్ క్యాస్టింగ్స్ లిమిటెడ్ కంపెనీలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో శ్రావణ్ షిప్పింగ్ మేనేజింగ్ డైరక్టర్ జి.సాంబశివరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశ్రామిక రంగం దేశంతో ఎంతో అభివృద్ధి చెందుతోందన్నారు. అనంతరం ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. పదో తరగతిలో ప్రతిభ కనబరిచిన వారికి అవార్డులు అందించి అభినందించారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ శేఖర్ మొవ్వా, డైరెక్టర్ జిఎస్ఎన్.రాజు పాల్గొన్నారు.

స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి

విశాఖ కలెక్టరేట్ : స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తితో నేటి యువత ముందుకు సాగాలని, దేశాభివృద్ధికి తమ వంతు సహకారాన్ని అందించాలని కనకమహాలక్ష్మి కో–ఆపరేటివ్ బ్యాంకు ఛైర్మన్ కొమ్మారెడ్డి రాంబాబు సూచించారు. అక్కయ్యపాలెం లోని బ్యాంకు ప్రధాన కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బ్యాంకు వైస్ ఛైర్మన్ జి.రామకృష్ణ, డైరెక్టర్ పి.సత్యనారాయణ, ముఖ్య కార్యనిర్వాహణాధికారి కె.శ్యామ్‌కిషోర్ పాల్గొన్నారు.



జాతీయ పతకాన్ని ఆవిష్కరిస్తున్న బ్యాంకు చైర్మన్ రాంబాబు

అయ్యన్న ఇంట స్వాతంత్ర్య దినోత్సవం

నర్సీపట్నం టౌన్: మాజీ మంత్రి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు ఇంటిపై స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయజెండాను ఆవిష్కరించారు. ప్రజలకు, టిడిపి శ్రేణులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే స్థానిక నలంద పాఠశాలలో జాతీయజెండాను ఆవిష్కరించి, విద్యార్థుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. విద్యార్థుల విభిన్న వేషధారణలు ఆకట్టుకున్నాయి.



తన ఇంటిపై జాతీయజెండా ఆవిష్కరిస్తున్న అయ్యన్న

పలువురికి ఉత్తమ ప్రతిభా పురస్కారాలు



అవార్డు స్వీకరిస్తున్న నర్సీపట్నం టౌన్ సిఐ గణేష్

ప్రజాశక్తి-యంత్రాంగం

ఉత్తమ సేవలందించినందుకు పలువురు ఉద్యోగులకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రశంసాపత్రాలను అందించారు.

నర్సీపట్నం టౌన్ : నర్సీపట్నం టౌన్ సిఐ నమ్మి గణేష్, టౌన్ ట్రాఫిక్ ఎఎస్ఐ కామేశ్వరరావులకు స్వాతంత్ర్య దినోత్సవ ఉత్తమ ప్రతిభా పురస్కారాలు లభించాయి. అనకాపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పీడిక రాజన్నదొర, కలెక్టర్ రవిసుభాష్ నుంచి ఉత్తమ పురస్కారాలను స్వీకిరంచారు. పురస్కార గ్రహీతలకు పోలీసులు, స్థానికులు అభినందించారు.

నక్కపల్లి : 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా పలువురు ఉద్యోగులు ఉత్తమ పురస్కారాలు అందుకున్నారు. మండల వ్యవసాయాధికారి ఉమాప్రసాద్, నక్కపల్లి సిహెచ్‌సి గైనకాలజిస్ట్ డాక్టర్ జయలక్ష్మి, ఫార్మసిస్ట్ హిమామ్, 108 సిబ్బంది పెదకాపు రాము అనకాపల్లిలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పీడిక రాజన్న, కలెక్టర్ రవిసుభాష్, జాయింట్ కలెక్టర్ జాహ్నవి నుంచి ప్రశంసా పత్రాలను అందుకున్నారు.

గొలుగొండ : స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన కృష్ణదేవిపేట అటవీ రేంజర్ సుంకర వెంకటరావు డిప్యూటీ రేంజ్ అధికారి రాజేష్, గొలుగొండ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రుత్తల రామకృష్ణ ఉత్తమ ప్రతిభా అవార్డులను అందుకున్నారు. జిల్లా కేంద్రంలో ఉపముఖ్యమంత్రి రాజన్నదొర, జిల్లా కలెక్టర్ రవిపట్టాన్‌శెట్టి నుంచి ఉత్తమ ప్రతిభా అవార్డులు స్వీకరించిన వీరిని పలువురు అభినందించారు.

రాంబాబుకు సేవా పురస్కారం

రోలుగుంట : మండలంలో కుసర్లపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు రాంబాబు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవా అవార్డును ఆర్‌డిఒ జయరాం నుంచి అందుకున్నారు. రాంబాబు ఇప్పటి వరకు 1.70 లక్షల మొక్కలు నాటి ఆదర్శంగా నిలిచారు.

కోటవురట్ల : మండలంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ జీరెడ్డి సురేష్ నాయుడు, వెల్ఫేర్ అసిస్టెంట్ అమలకంటి రాజులకు జిల్లా కేంద్రంలో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో ఉపముఖ్యమంత్రి పీడిక రాజన్న దొర, కలెక్టర్ రవిసుభాష్, జెసి జాహ్నవిల నుంచి ప్రశంసా పత్రాల అందుకున్నారు.

డివిజన్ పరిధిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విఆర్‌ఒ ఆశారత్నం, సచివాలయ విలేజ్ సర్వేయర్ షేక్ ఉస్మాన్‌లకు నర్సీపట్నంలో ఆర్‌డిఒ వెంకట జయరాం పురస్కారం కింద ప్రశంసాపత్రాలు అందజేశారు అవార్డు గ్రహీతలకు పలువురు అభినందనలు తెలిపారు.




ప్రశంసాపత్రాన్ని అందుకుంటున్న టౌన్‌ప్లానింగ్ అధికారి తేజ

సీతమ్మధార: జివిఎంసి టౌన్ ప్లానింగ్ అధికారి తేజకు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి విడుదల రజని ప్రశంసాపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మల్లికార్జున, జివిఎంసి కమిషనర్ సిహెచ్ సాయికాంత్ వర్మ పాల్గొన్నారు.

పిఎం పాలెం : మధురవాడలోని జివిఎంసి జోన్–2 టౌన్ ప్లానింగ్ ఎసిపిగా విధులు నిర్వర్తిస్తున్న కె.వెంకటేశ్వర్లుకు ప్రశంసాపత్రాన్ని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి విడుదల రజని అందించారు. కలెక్టర్ ఎ.మల్లికార్జున, జివిఎంసి కమిషనర్ సాయికాంత్‌వర్మ పాల్గొన్నారు.



ఆర్‌డిఒ నుంచి అవార్డుస్వీకరిస్తున్న విఆర్‌ఒ ఆశారత్నం



అవార్డు స్వీకరిస్తున్న టౌన్‌ప్లానింగ్ ఎసిపి వెంకటేశ్వర్లు